Crime Mirror
QR Code
https://epaper.
crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
12-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 61

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం

## కాలుష్య రహిత వాతావరణం ఏర్పాటు

గ్రీన్ ఎనర్జీ ద్వారా రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు

హరిత ఇంధన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్

మీడియాతో ఇష్టాగోష్టిలో చంద్రబాబు నాయుడు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం రానుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విద్యుత్ రంగంలో ఇదో విప్లవానికి నాంది కానుందని అన్నారు. రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు గ్రీన్ ఎనర్జీ రూపంలో

2లో

# కొత్త కంపెనీలను పిలవండి

## మద్యం సరఫరాపై ఎక్సైజ్ శాఖకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



మద్యం రేట్ల పెంపు విషయంలో కంపెనీల ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు

ధరల నిర్ణాయక కమిటీ నివేదికను వీలైనంత త్వరగా తెప్పించండి

మద్యం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూడాలి

గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా భూగర్భ విద్యుత్ లైన్లు వేయాలి

ఎక్సైజ్, విద్యుత్ శాఖలపై వేర్వేరుగా సీఎం సమీక్షలు

హైదరాబాద్: రాష్ట్రంలో మద్యం సరఫరా చేయడం కోసం కొత్త కంపెనీలను ఆహ్వానించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మద్యం సరఫరా కంపెనీలను ఎంపిక చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసి, దరఖాస్తులు స్వీకరించాలని.. ఇందుకోసం కనీసం నెల రోజులు గడువు ఇవ్వాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న కంపెనీల నాణ్యత ప్రమాణాలు, సరఫరా సామర్థ్యాన్ని పరిశీలించి పారదర్శకంగా ఎంపిక చేయాలని..

# ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేడి

ఆప్ ప్రతిష్టకు సవాల్ కానున్న ఎన్నికలు

వరుసగా మూడోసారి విజయంతో హ్యాట్రిక్‌పై కన్ను

ప్రతిష్టగా తీసుకుని పోరాడుతున్న బిజెపి

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** దేశరాజధానికి అసెంబ్లీగా ఉన్న ఢిల్లీ ఎన్నికలపై పట్టుకోసం బిజెపి ఎత్తులు వేస్తోంది. ఇప్పటి వరకు రెండు ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన ఆప్ మరోమారు గెలుపు ద్వారా హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది.



- మిగతా 2వ పేజీలో

# త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

పార్టీలో పనిచేసిన వారికే పదవులు

సంక్రాంతి తరవతా మంత్రివర్గ విస్తరణపై స్పష్టత

దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం

మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్






# మేళాకు వేళాయె

## మహా కుంభమేళాకు 13వేల రైళ్ల రాకపోకలు

విజయవాడ, సికింద్రాబాద్‌ల నుంచి నేరుగా ప్రయాగ్‌రాజ్‌కు రైళ్లు

హైదరాబాద్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు నేరుగా విమానసేవలు

అందుబాటులో టెంట్‌లు, విల్లాలు

న్యూఢిల్లీ: అశేష జనవాహినితో భగవన్నామ స్మరణలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న పుణ్యస్నానాలనగరి, త్రివేణి సంగమస్థలిలో మహాకుంభమేళాకు భక్తకోటి బారులుతీరింది. భక్తిపారవశ్యంతో పోటెత్తే కోట్లాది మందికి 'మహా కుంభమేళా'ప్రాంతంలో విడిదిసహా రాకపోకలు,

2లో

# దారులన్నీ పల్లెలకే..

సంక్రాంతికి సొంతూళ్లకు పట్నం జనం.. వాహనాలతో కిక్కిరిసిన రోడ్లు

బారులు తీరిన విజయవాడ రహదారి.. పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్

32 కిలోమీటర్ల ప్రయాణానికి మూడు గంటలు

250కి పైగా ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలపై కేసులు నమోదు



హైదరాబాద్/విజయవాడ,జనవరి11(ఆర్ఎన్ఎ): సంక్రాంతి పండగ సందర్భంగా నగరవాసులు వాహనాల్లో సొంతూళ్లకు క్యూకట్టడంతో.. దాదాపు అన్ని రూట్లలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఏటా ఇదేతంతు కనిపించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనికితోడు విజయవాడ రహదారిలో రిపేర్లు కూడా వాహనదారులకు పరీక్ష పెట్టాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డెక్కడంతో ఆయా ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. శనివారం నుంచి సెలవులు ప్రారంభం కావడంతో



# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి

కాంగ్రెస్ దాడిని ఖండించిన కెటిఆర్, హరీష్ రావు

2లో

# కొండపోచమ్మ సాగర్ వద్ద విషాదం

3లో




# త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తాయన్నారు. కార్పొరేషన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్యాడ్ర్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు.కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. యితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ్యంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యం కానుందని కాంగ్రెస్ వర్గాలే చెప్పుకొచ్చారు. ఇప్పుడు అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్వయంగా మంత్రి వర్గ విస్తరణపై ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.

# ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేడి

అయితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ సహా అనేకమంది నేతలు అవినీతి కేసుల్లో ఇరుక్కుని జైలుకు వెళ్లడంతో ఆప్ ప్రతిష్ట కొంత మసకబారింది. మరోవైపు ఆప్‌కు చెందిన పలువురు నేతలు పార్టీని వీడారు. ఈ క్రమంలో ఆప్‌కు గతంలో ఉన్న ఛరిష్మా కనబడడం లేదు. అందువల్ల బిజెపి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫిబ్రవరిలో జరిగే ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదన్నది ఆసక్తిగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రధానంగా ఢిల్లీ ఎన్నికలపైనే చర్చ నడుస్తోంది.. ఎందుకంటే దేశానికి రాజధానిగా ఉన్న ఢిల్లీలో ఏ పార్టీలో అధికారంలోకి వస్తుందోనని అంచనాలు వేసుకుంటున్నారు. అయితే ఢిల్లీలో ఎవరు గెలుస్తారో అటుంచితే అసలు ఢిల్లీ ఎన్నికలు ఎప్పుడు మొదలయ్యాయి.. మొదటిసారిగా ఎవరు అధికారంలోకి వస్తారు అనే విషయాలపై ఒక్కసారి వెనుక్కు వెళదాం.. ఢిల్లీ లెజిస్లేటీవ్ అసెంబ్లీ మొదటిసారిగా మార్చి 7 1952న పార్ట్ సీ కింద ఏర్పాటైంది. దీనిని హెూంమంత్రి కట్టూ ప్రారంభించారు. అసెంబ్లీలో అప్పుడు 48 మంది సభ్యులు ఉన్నారు. ఢిల్లీ ప్రధాన కమిషనర్‌కు సలహాదారు పాత్రలో మంత్రుల మండలి ఉంది. అయినప్పటికీ చట్టాలు చేసే అధికారాలు కూడా దీనికి ఉన్నాయి. మొదటి మంత్రి మండలికి చౌదరి బ్రహ్మప్రకాష్ నాయకత్వం వహించారు. ఆయన ఢిల్లీకి మొదటి ముఖ్యమంత్రి కూడా. అయితే 1953 రాష్ట్రాల పునర్వవస్థీకరణ కమిషన్, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1956 ద్వారా రాజ్యాంగ సవరణకు దారితీసింది. ఇది నవంబర్ 1 1956 నుంచి ఆమలులోకి వచ్చింది. దీని అర్థం ఢిల్లీ ఇకపై పార్ట్ సీ రాష్ట్రం కాకుండా యూనియన్‌గా మార్చబడింది. భారత రాష్ట్రపతి ప్రత్యక్ష పరిపాలనలో పాలించబడింది. దీంతో అప్పటి వరకు ఉన్న శాసన సభ, మంత్రి మండలి కూడా ఒక్కసారిగా రద్దయ్యాయి. తదనంతరం ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1957 అమల్లోకి వచ్చింది. అలాగే 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ 56 మంది ఎన్నికై, ఐదుగురు నామినేట్ చేయబడిన సభ్యులుతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను అధిపతిగా నియమించారు. అయితే కౌన్సిలుకు శాసన అధికారాలు మాత్రం లేకుండాపోయాయి. ఇలా 1990 వరకు కొనసాగుతూ వచ్చింది. మళ్లీ 1993 సంవత్సరంలో ఢిల్లీ 70 శాసన సభా శాసన సభ ఏర్పాటైంది. అయితే 1993 నుంచి 2008 జరిగిన నాలుగుసార్ల ఎన్నికల్లో ప్రజలు ఏకపక్ష తీర్పునిచ్చారు. ఒకసారి బీజేపీకి ఇస్తే, మిగిలిన మూడుసార్లు కాంగ్రెస్సుకు ఇచ్చారు. మొట్టమొదటిసారిగా 2013లో జరిగిన ఎన్నికల్లో హంగు వచ్చింది. ఇందులో బీజేకీ 32 సీట్లు వచ్చి అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పటికి పార్టీ స్థాపించి ఒక ఏడాది మాత్రమే అయిన ఆమ్‌ఆద్మీ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసి 28 స్థానాలను కైవశం చేసుకుంది. కేవలం 8 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ ఆప్ పార్టీకి మద్దతు ఇవ్వటంతో ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే అవినీతి నిరోధక ఎజెండాపై అధికారాన్ని జేజిక్కించుకున్న ఆప్ పార్టీ అవినీతిని దర్యాప్తు చేయటానికి స్వతంత్ర సంస్థను రూపొందించటానికి జన్‌లోక్‌పాల్ బిల్లును ఆమోదించటానికి ముందుకొచ్చింది. కానీ దాని పదవీకాలం రెండు నెలలలోపే ఉండటంతో ఆప్ జాతీయ కన్వీనర్, మొదటిసారి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లోక్‌పాల్ బిల్లును ఆమోదించడంలో విఫలమయ్యారు. దీంతో ఆయన రాజీనామా చేయడంతో మళ్లీ రాష్ట్రపతి పాలనలోకి వెళ్లింది. అయితే 2015 ఢిల్లీ ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలు వచ్చాయి. ఆప్ పార్టీ అఖండ విజయంతో తిరిగి అధికారంలోకి వచ్చింది. అసెంబ్లీలో సీట్లలో 67 సీట్లు మరియు అత్యదికంగా 54.34 ఓట్ల శాతం సాధించింది. బీజేపీ మూడు స్థానాలు రాగా కాంగ్రెస్ ఖాతా తెరవకుండాపోయింది. అధికారంలోకి వచ్చిన ఆప్‌పార్టీ మహిళలకు ఉచిత నీరు, విద్యుత్, ప్రజా రవాణా సహా అనేక సంక్షేమ పథకాలు అమలుతో ఆప్ పార్టీ 2020 మరోసారి భారీ మెజార్టీ విజయం సాధించింది. అయితే 2025 కంటే కొంచెం తక్కువగా 62 సీట్లు మాత్రమే వచ్చి 53.57 శాతం ఓట్ల శాతానికి సాధించింది. బీజేపీకి 8 స్థానాలు రాగా ఓట్లు శాతం 38.51 శాతానికి పెంచుకుంది. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కూడా ఖాతా తెరవకుండాపోయింది. అయితే 2025 ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది వీడని చిక్కుముడిగా మిగిలిపోయింది. ఎందుకుంటే ఇప్పుడు 2024 గత రెండేళ్లుగా ఆప్‌పార్టీకి అవినీతి మరకలు అంటుకొని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు హెూంమంత్రి కూడా జైలు ఊసలు లెక్కించారు. ఇంకా ఆ కేసుపై విచారణ కూడా నడుస్తునే ఉంది. అందుకే ఈ ఎన్నికలు ఆప్‌పార్టీకి చాలా కీలకంగా మారాయి. ఒకవేళ ఈ ఎన్నికల్లో ఓడిపోతే బీజేపీ నుంచి మరింత ఒత్తిడి పెరిగి ఇంకా అనేక కేసులు బనాయించే అవకాశం ఉంది. ఇక బీజేపీకి విషయానికొస్తే అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సమయాల్లో కేవలం ఒకేసారి ఒక్కసారి అధికారంలోకి రావటం, ఢిల్లీ దేశ రాజధాని కావడం దానికి పరువు ప్రతిష్టకు సవాల్‌గా మారింది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాకున్నా అటు ఆప్ పార్టీని, బీజేపీ ఓట్ల పరంగా ఏ మేరకు దెబ్బతిస్తుందో వేచి చూడాలి. అయితే 2024 జరిగిన లోక్‌సభ ఫలితాలను బట్టి చూస్తే 52 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఆధిక్యంలో ఉండగా, 10 స్థానాల్లోనే ఆప్‌పార్టీ ఆధిక్యత కనపిస్తుంది. 8 స్థానాల్లో మాత్రం కాంగ్రెస్ బలంగా కనిపిస్తున్నట్లు ఫలితాలు వచ్చాయి. మరీ వచ్చేనెల 5న జరిగే ఎన్నికల్లో ఢిల్లీ పీఠం ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే..?

## దారులన్నీ పల్లెలకే..

ఇటు విజయవాడ, అటు వరంగ్ల, ఇటు నిజామాబాద్రూట్లలో రద్దీ పెరిగింది. సొంత కార్లలో బయలుదేరిన వారికి ట్రాఫక్ జామ్ చీకాకు తెప్పించింది. టోల్‌గేట్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరుతున్నాయి. దీంతో టోల్‌గేట్ల వద్ద రద్దీ లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను దారి మళ్లించారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో పండగ రద్దీ నివారణకు చర్యలు తీసుకున్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నగరవాసులు స్వగ్రామాలకు బయలుదేరారు. వరుస సెలవులు ఉండటంతో సొంతూళ్లకు తరలివెళ్లారు. మరోవైపు పండగకు వెళ్లే వారితో మెట్రో రైళ్లలో రద్దీ నెలకొంది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎల్బీనగర్, మియాపూర్, సికింద్రాబాద్, ఎంజీబీఎస్, జేబీఎస్ తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు మెట్రో రైళ్లలో ప్రయాణిస్తున్నారు. మియాపూర్, రాయదుర్గం, జేఎన్టీయూ, అమీర్‌పేట్, ఎంజీబీఎస్, పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్, ఎల్బీనగర్, ఉప్పల్ తదితర స్టేషన్ల వద్ద రద్దీ నెలకొంది. సంక్రాంతి సెలవులు వచ్చాయంటే చాలు సొంతూళ్లకు పయనమవుతారు. ఈ క్రమంలో.. హైదరాబాద్–విజయవాడ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్ నుంచి పల్లెలకు వాహనాలు బారులు తీరాయి. ప్రతీసారి ఉన్నట్లే భారీ వాహనాల రద్దీతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. సంక్రాంతి సందర్భంగా సొంత ఊర్లకు పయనమైన వాహనాలతో టోల్ ప్లాజాల దగ్గర వాహనాల రద్దీ కొనసాగుతోంది. గత రాత్రి నుంచి ఇప్పటివరకు కూడా టోల్ గేట్స్ దగ్గర వాహనాల తాకిడి భారీగా ఉంది. జగ్గయ్యపేట దగ్గర చిలకల్లు, నందిగామ దగ్గర కీసర, గన్నవరం దగ్గర పొట్టిపాడు చెక్ పోస్టుల దగ్గర వాహనాల రద్దీ నెలకొంది. దీంతో సాధారణ రోజుల కంటే ఎక్కువ గేట్లను అందుబాటులో తెచ్చి వాహనాలను అనుమతి పంపిస్తున్నారు. రోజుకి సాధారణ రోజుల్లో 15 వేల వాహనాలు టోల్ గేట్ల నుంచి బయటకు వెళ్తుండగా.. ఇప్పుడు పండగ సీజన్ కావటంతో వాటి సంఖ్య 40,000 వరకు ఉంటుందని టోల్ గేట్ సిబ్బంది చెబుతున్నారు.

# రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ తయారవుతుందని అన్నారు. మిగిలిన ప్రాంతాల్లో తయారయ్యే సౌర, పవన, పనీపడ్ స్టోరేజ్ విద్యుత్‌ను పూడిమాడకకు తెస్తే వాటి ద్వారా హెడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని చెప్పారు. ఉత్పత్తయ్యే హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మీడియాతో ఇష్టాగోష్టి సందర్భంగా హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని దీంతో ఎగుమతులు పెరిగి మనకు లాభం వస్తుందని చెప్పారు. అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని తెలిపారు. ఎన్టీపీసీలో బొగ్గు మండించటం ద్వారా వచ్చే కార్బన్ డైయాక్సైడ్‌ని పూడిమడక తెచ్చి హైడ్రోజన్ ఉత్పత్తికి వాడితే కాలుష్యం తగ్గుతుందన్నారు. గ్రీన్ కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టెకోవర్ చేసి గ్రీన్ ఆమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారని చెప్పారు. ఈ ఎ÷–లాంట్ మీద రూ.25వేలకోట్ల పెట్టుబడులు పెడుతున్నారన్నారు. కాకినాడ పోర్టు ద్వారా ఎగుమతులు జరుగుతాయని చెప్పారు. రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్డ్ గ్యాస్ తయారీకి 500కేంద్రాలు పెడుతోందని వివరించారు. ఒక్కో కేంద్రం రూ.130కోట్ల పెట్టుబడి పెడుతున్నారని చెప్పారు. బయోగ్యాస్‌కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఇది తయారవుతుందని తెలిపారు. ఈ గడ్డి పెంచటానికి ఎకరాకు రూ.30వేల కౌలు రైతులకు రిలయన్స్ చెల్లిస్తుందన్నారు. ఈ కేంద్రాల వల్ల ఉద్యోగాలు వచ్చి, గ్యాస్ ఉత్పత్తిలో వచ్చే వ్యర్థాలు భూసారం పెంచేందుకు ఎరువు గానూ ఉపయోగపడుతుందని చెప్పారు. బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ స్వాపింగ్ బ్యాటరీలు మోడల్‌ను కుప్పంకి తెచ్చిందన్నారు. కుప్పంలో సూర్యఘర్ అమల్లో ఉన్న ఇళ్లకు స్వాపింగ్ బ్యాటరీలు ఛార్జింగ్ చేసుకునేందుకు ఇంటి యజమానికి డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. ఇది కుప్పం సూర్యఘర్ ఇంటి వాసులకు అదనపు ఆదాయం కానుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'ఈ కేంద్రాల వల్ల ఉద్యోగాలు వచ్చి, గ్యాస్ ఉత్పత్తిలో వచ్చే వ్యర్థాలు భూసారం పెంచేందుకు ఎరువు గానూ ఉపయోగపడుతుంది. బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ స్వాపింగ్ బ్యాటరీలు మోడల్‌ని కుప్పంకి తెచ్చింది. కుప్పంలో సూర్యఘర్ అమల్లో ఉన్న ఇళ్లకు స్వాపింగ్ బ్యాటరీలు ఛార్జింగ్ చేసుకునేందుకు ఇంటి యజమానికి డబ్బులు చెల్లిస్తుంది. ఇది కుప్పం సూర్యఘర్ ఇంటి వాసులకు అదనపు ఆదాయం కానుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిపై కొత్త ఆలోచనలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం సౌర ఫలకాల ఏర్పాటు ఉచితంగా పెడుతున్నాం. మిగిలిన వారికి కూడా సౌర ఫలకాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ రాయితీ పోను మిగిలిన ఫలకాలను రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ పెట్టుబడి తిరిగి వచ్చే వరకూ కొంత మొత్తం విద్యుత్ వెనక్కి తీసుకుంటాం. ప్రభుత్వ పెట్టుబడి తిరిగి వచ్చాక యూనిట్ మొత్తం ఇంటి యజమానికి అప్పగిస్తాం. కుప్పంలో కొంతమందికి మానసిక ఎదుగుదల సమస్యలు, వినికిడి, మాటలు రాని సమస్యలు ఉన్నాయి. పిల్లల్లో సృజనాత్మకత పెంచటానికి యాప్‌ల

సాయంతో శిక్షణ ఇస్తున్నారు. ఇది సత్ఫలితాలు ఇస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తెస్తాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

**భువనగిరి/హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారాస భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచెల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ భువనగిరిలోని భారాస కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారాస కార్యాలయంపై దాడి చేసి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. అనంతరం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఇదిలావుంటే యాదాద్రి భువనగిరి జిల్లా భారాస పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని ఆక్షేపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న భారాస కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. అరాచకాలకు చిరునామాగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారాస కార్యకర్తలు, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలతో పాటు వారి వెనకున్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. 'ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాడులు చేసే సంస్కృతిని ఎక్కువైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడి చేస్తే, ఆ పార్టీ నాయకులు భౌతికదాడులకు పాల్పడుతున్నారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ ప్రజాపాలన?' అని హరీశ్ రావు ప్రశ్నించారు.

# కొత్త కంపెనీలను పిలవండి

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే సరఫరా చేస్తున్న కంపెనీల కోసం సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని స్పష్టం చేశారు. మద్యం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు. శనివారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎక్సైజ్ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. యునైటెడ్ బ్రూవరీస్ (యూబీ) కంపెనీ బీర్ల ధరల పెంపు డిమాండ్, బకాయిలు చెల్లించనందున తెలంగాణలో తమ బ్రాండ్ మద్యాన్ని సరఫరా చేయబోమని ప్రభుత్వానికి లేఖ రాసిన అంశంపై చర్చించినట్టు తెలిసింది. యూబీ కంపెనీ వాదనను అధికారులు వివరించగా.. మద్యం కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని సీఎం స్పష్టం చేశారు. ఈ క్రమంలో పొరుగునే ఉన్న ఏపీ, మహారాష్ట్రలతోపాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న రేట్లను పరిశీలించాలని సూచించారు. కంపెనీలకు ఇచ్చే రేట్లను హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని ధరల నిర్ణాయక కమిటీ నిర్ధారిస్తుందని, ఆ కమిటీ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని గుర్తు చేశారు. ఆ కమిటీ తన నివేదికను త్వరగా ఇచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి క్రమం తప్పకుండా ఎక్సైజ్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు.గత ప్రభుత్వ హయాంలోని బకాయిలను కూడా క్రమంగా క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో మద్యం తయారీ, సరఫరా కోసం ఐదు సంస్థలకు అనుమతినిచ్చి, నిలిపివేసిన నేపథ్యంలో ఇప్పుడు వాటి గురించి పరిశీలించాలని సీఎం సూచించినట్టు సమాచారం. అయితే ఈ ఐదు సంస్థల్లో ఒక సంస్థకు డిస్టిలరీ ఏర్పాటు తోపాటు మద్యం తయారీకి గతంలో అనుమతినిచ్చారు. విమర్శలు రావడంతో అనుమతులను నిలిపివేశారు. ఇప్పుడు సీఎం ఆదేశాలతో పునః పరిశీలించే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో, ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతమంతా పూర్తిగా భూగర్భ విద్యుత్ కేబుళ్లు వేసే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దీనితో విద్యుత్ చౌర్యాన్ని అరికట్టడమేకాక, విద్యుత్ అంతరాయాలను కూడా అధిగమించడానికి వీలవుతుందని సూచించారు. దీనికి సంబంధించి వివిధ దేశాల్లోని ఉత్తమ విధానాలను పరిశీలించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర రాజధాని నగరంలో వేసే భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ దేశంలోనే అత్యు త్తమంగా ఉండాలని పేర్కొన్నారు.

# మేళాకు వేళాయె

(మొదటి పేజీ తరువాయి)

ఇతర సౌకర్యాల కోసం యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలోని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం విస్తృతస్థాయి ఏర్పాట్లు చేసింది. ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రపంచం నలుమూలల నుంచి సుమారు 40కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో సకల సౌకర్యాలపై రాష్ట్ర సర్కార్ దృష్టిసారించింది. మహా కుంభమేళాకు వచ్చిన ఏ ఒక్క భక్తుడికీ అసౌకర్యం కలగకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నారు. అధునాతన ప్రపంచ ఆధ్యాత్మిక ఘట్టంగా మహా కుంభమేళా నిలిచిపోయేలా యోగీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశం నలుమూలల నుంచి మహాకుంభ మేళాకు వచ్చే భక్తులు %ఒఒఒ. అతీష్‌ష్‌శీబతీఱంఎ.ఒశీఎ% తోపాటు %ఒఒఒ. బజూర్‌సఎ. ఒశీ. ఱఅ% వెబ్‌సైట్‌లో విడిది, ఇతర టూర్ ప్యాకేజీల కోసం బుక్ చేసుకునే ఏర్పాట్లు చేశారు.

దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి కుంభమేళా సమీప రైల్వేస్టేషన్లకు 50 రోజుల్లో మొత్తంగా 10,000 సాధారణ రైళ్లు, 3,000 ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. విజయవాడ, సికింద్రాబాద్‌ల నుంచి నేరుగా ఉత్తరప్రదేశ్‌లోని మహాకుంభ మేళా జరిగే ప్రయాగ్‌రాజ్ ప్రాంతానికి రైల్వేశాఖ రైళ్లను నడుపుతోంది. కొన్ని రైళ్లు ప్రయాగ్‌రాజ్ చెయోకీ రైల్వేస్టేషన్ వరకు వెళతాయి. మరికొన్ని ప్రయాగ్‌రాజ్ రైల్వే జంక్షన్ వరకు వెళుతున్నాయి. హైదరాబాద్ నుంచి నేరుగా ఒకే ఒక్క విమాన సౌకర్యం ఉంది. విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం నుంచి విమానంలో వెళ్లే వారు హైదరాబాద్‌లో ఇదే విమానం ఎక్కాల్సి ఉంటుంది. ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా జరిగే ప్రాంతానికి వేల కొద్దీ ఆటోలు, క్యాబ్‌లు, ద్విచక్రవాహనాలు, రిక్షా సౌకర్యాలు ఉన్నట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. వెలసిన టెంట్ సిటీ: మహాకుంభ మేళా జరిగే ప్రాంతంలో ఉండేందుకు రైల్వేశాఖకు చెందిన ఐఆర్‌సిటీసీ పలు ఏర్పాట్లు చేసింది. అక్కడ ఉండాలనుకునే వారు బుక్ చేసుకోవచ్చు. చెక్ ఇన్ టైం మధ్యాహ్నం 12గంటలకు, చెక్ అవుట్ టైం మరుసటి రోజు ఉదయం 10గంటలుగా నిర్ణయించారు. టెంట్ అయితే రూ.18,000, విల్లా అయితే రూ.20,000 ధర నిర్ణయించారు. 'ఐఆర్‌సిటీసీ మహాకుంభ్ గ్రామ టెంట్ సిటీ'పేరుతో బస సౌకర్యం అందిస్తున్నారు. అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. స్నానాల గది, వేడి, చల్లటి నీరు, కుంభమేళాను వీక్షించేందుకు ఎల్‌ఈడీ టీవీ, ఏసీ సౌకర్యాలూ అందిస్తున్నారు. ఒక టెంట్‌లో ఇద్దరు పెద్దలు, ఇద్దరు చిన్న పిల్లలు ఉండేందుకు మాత్రమే అనుమతిస్తున్నారు. ఒకసారి బుకింగ్ పూర్తయ్యాక రద్దు చేసుకుంటే బుకింగ్ డబ్బులు తిరిగి ఇవ్వరు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ సైతం బస ఏర్పాట్లు ప్రత్యేకంగా చేసింది. ఒక్క రాత్రి విడిదికి రూ.1,500 నుంచి రూ.35,000 ధరలో వేర్వేరు రకాల భిన్న బస సౌకర్యాలు ఏర్పాటు చేశారు. విల్లా అయితే ఇద్దరు ఉండేందుకు రోజుకు రూ.35,000 చెల్లించాల్సి ఉంటుంది. అదనపు వ్యక్తికి మరో రూ.8,000 చెల్లించాల్సి ఉంటుంది.

# సొంతూళ్లకు పయనమవుతున్న నగరవాసులు

## టోల్ ప్లాజా బారులుతీరుతున్న వాహనాలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సంక్రాంతి పండుగ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు నగరవాసులు పయనమవుతున్నారు. దీంతో ప్రధాన రహదారులైన విజయవాడ, గుంటూరు వైపు వెళ్లే రహదారులు వాహనాలకు కిక్కిరిసిపోయాయి. హైదరాబాద్ - విజయవాడ రహదారిపై ట్రాఫిక్‌ను పోలీసులు నియంత్రిస్తున్నారు. ఈ మార్గంలో ఉన్న పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. ఫాస్ట్ ట్యాగ్ స్కానింగ్ ఆలస్యంగా అవుతుండటంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. 12 టోల్ బూత్‌ల ద్వారా ఆంధ్రప్రదేశ్ వైపునకు వాహనాలను పంపిస్తున్నారు. అయితే హైదరాబాద్ నుంచి విజయవాడ వైపునకు ప్రతి సెకన్‌కు 4 వాహనాలు వెళ్తున్నాయి. అంటే పంతంగి టోల్ ప్లాజా వద్ద గంటకు 900 వాహనాల్ ఏపీకి వెళ్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇక హైవేపై ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. వాహనాలను ఒక క్రమపద్ధతిలో ముందుకు పోనిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే ట్రాఫిక్‌ను క్లియర్ చేసే విధంగా అక్కడక్కడ భారీ క్రేన్లను అందుబాటులో ఉంచారు.




# ప్రశ్నిస్తే జైలుకెళ్లాలా..?

## ప్రజాస్వామ్యంలో సీఎం రేవంత్ చర్యలు సబబు కాదు : మాజీ మంత్రి దయాకర్‌రావు

**జనగామ, (క్రైమ్ మిర్రర్):** సీఎం రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యంతో మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అక్రమ అరెస్టు చేసిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్ట్ రాజ్ కుమార్‌ను శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం అయిన కొడంగల్‌లోని లగచర్లలో అమాయక గిరిజన రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డిది మొదటి నుంచి కక్షసాధింపు ధోరణి అని విమర్శించారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి దుర్మార్గమైన పాలన చూడలేదని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని కొండాపురంకు చెందిన కాంగ్రెస్ గిరిజన నాయకుడు శ్రీనివాసు తన భార్య కాపురానికి రావడం లేదంటూ పీఎస్ ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంలో శ్రీనివాస్‌ను కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు పీఎస్‌లో అక్రమంగా కొట్టించడంతో తాను ఒంటిపై పెట్రోల్ పోసుకున్నట్లు డెత్ స్టేట్మెంట్ ఇచ్చినా కూడా ఇంతవరకు దానిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తొర్రూరుకు చెందిన ఓ గిరిజన యువకుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేసి ఇటీవల ప్రభుత్వ నుంచి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు ఆ యువకుడిని రెండు రోజులపాటు పీఎస్ లో పెట్టి కొట్టించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్టు రాజ్ కుమార్ కూడా కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సమయంలో అనుకూలంగా పనిచేసిన వ్యక్తి. ప్రస్తుతం అతను ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా తన ఛానల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు ధోరణిలో ఆ జర్నలిస్టుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. రాజ్ కుమార్ పై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును విత్ డ్రా చేసుకొని వెంటనే అతడిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కొండపోచమ్మ సాగర్ వద్ద విషాదం

## హైదరాబాద్‌కు చెందిన ఐదురుగు మునక

## సరదాగా వచ్చి డ్యామ్‌లో మునిగి మృతి

## విషయం తెలసి..తల్లిదండ్రుల కన్నీరుమున్నీరు

**సిద్దిపేట,(క్రైమ్ మిర్రర్):** సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మార్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. నగరానికి చెందిన ఏడుగురు యువకులు శనివారం కొండపోచమ్మ సాగర్‌కు ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. మృతులు హైదరాబాద్‌కు చెందిన ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారంతా స్నేహితులు కావడంతో సంక్రాంతి పండుగకు సెలవులు వచ్చేయడంతో ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేయాలని భావించారు. అందుకు వారు సిద్దిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌కు బయలుదేరారు. అక్కడా బాగా ఎంజాయ్ చేసేందుకు ఏడుగురు యువకులు తమ తల్లిదండ్రులకు చెప్పి బయలుదేరారు. కానీ అదే వారికి చివరి చూపు అవుతుందని తల్లిదండ్రులు భావించలేదు. సరదాగా గడపడానికి వెళ్లిన వారి వెనకే మృత్యువు ఉందని గ్రహించలేకపోయారు. అనుకున్న విధంగా డ్యాం దగ్గరు చేరుకున్న ఆ ఏడుగురు యువకులు.. ఈత కొట్టాలని భావించారు. అంతా కలిసి డ్యాంలోకి దిగారు.. ఇంతలో ఏం జరిగిందో తెలియదు ఒకరి ఒకరి తర్వాత డ్యాంలో పడి గల్లంతయ్యారు. వీరు మునిగిపోతున్నట్లు గుర్తించిన గత ఈతగాళ్లు వెంటనే రంగంలోకి దిగారు. కానీ అప్పటికే జరగాల్సి నష్టం జరిగిపోయింది. ముందుగా యువకులు గల్లంతయ్యారన్న విషయం తెలిసిన వెంటనే వారి కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం ఏడుగురు యువకుడు డ్యాంలో పడిపోగా.. వారిలో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. మిగిలిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. వారి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు గజ ఈతగాళ్లు.వీరి మృతి విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సరదాగా వెళ్లిన తమ బిడ్డలు విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రుల శోకం వర్ణణాతీతం. యువకుల మృతి వార్త తెలిసి ముషీరాబాద్‌లోనూ విషాదఛాయలు అలముకున్నాయి.

# భూభారతితో సమస్యలకు చెక్

## కెసిఆర్ ఇష్టానుసారంతో ధరణి సమస్యలు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**నల్గొండ, (క్రైమ్ మిర్రర్):** ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపుదిద్దుకుంటుదన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధనలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15 లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు. త్వరలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద కుటుంబాన్ని ఒక యూనిట్‌గా ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఆ కుటుంబం తప్పని సరిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఉండాలని.. అంతకుమించి నిబంధనలు ఏమీ ఉండవని చెప్పారు. భూ భారతి విషయంలో చాలా పకడ్బందీగా చర్యలు ఉంటాయని అన్నారు. ఏపీ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చిన ఫిర్యాదులు ఆరోపణలపై శాఖా పరమైన విచారణ జరుగుతోందని చెప్పారు. 2025 భూ భారతి చట్టంలో ల్యాండ్ అప్పీలు అధారిటీని ప్రత్యేకంగా అమలు జరుపుతున్నామని చెప్పారు. సమగ్ర సర్వేపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 59 జీఓ ద్వారా కోట్లాది రూపాయల విలువైన భూములు పిక్ షర్ట్‌లకు కట్టబెట్టే ప్రయత్నం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 59 జీఓ పేరుతో జరిగిన దోపిడీని అడ్డుకుంటామని చెప్పారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.



# అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

## లారీని ఢీకొట్టిన బస్సు... అక్కడికక్కడే ముగ్గురు మృతి

**మహబూబ్‌నగర్, (క్రైమ్ మిర్రర్):** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భూరెడ్డిపల్లి వద్ద జరిగిన ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రోడ్డుపై వేగంగా వెళ్తున్న కారు టైర్ బరస్ట్ కావడంతో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. అప్రమత్తమైన లారీ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. ఆ వెనకాల వస్తున్న బస్సు లారీని బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది.

# నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

## డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

## అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు



**నల్లగొండ,(క్రైమ్ మిర్రర్):** అక్రమ వసూళ్లు, కిందిస్థాయి సిబ్బంది వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలపై నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు పడింది. గంజి కవితను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత స్థానంలో శ్రీనివాస్ రావుకు పోస్టింగ్ ఇచ్చారు. సమగ్ర విచారణ అనంతరం కవితపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్రమాలు, వసూళ్లకు పాల్పడుతున్నారని కవితపై ఆరోపణలు ఉన్నాయి. సొంత సిబ్బంది నుండి సైతం భారీగా వసూళ్లు చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత 15 రోజులుగా కవిత అక్రమాలపై రాష్ట్ర నిఘా విభాగం దృష్టి పెట్టింది. రేషన్, గుట్కా మాఫీయా నుంచి అక్రమ వసూళ్లు, కింది స్థాయి సిబ్బంది వద్ద కూడా చేతివాటం ప్రదర్శించినట్టు నిర్ధారణ అయినట్లు సమాచారం. కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలుపంచుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కవిత షాడో టీమ్ పైనా విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారుల విచారణలో విస్తుపోయే నిజాలు వెల్లడవుతున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లాకు 2017 సంవత్సరంలో డీఎస్పీ కేడర్ అధికారిగా పోస్టింగ్‌పై వచ్చిన గంజి కవిత ఏడేండ్లుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్లకుండా తన పలుకుబడిని ఉపయోగించి తిష్ఠ వేశారు. ఈ క్రమంలో అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఇతర పోలీస్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు మూడు నెలలకు ఒక అధికారిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు రిపోర్ట్‌లు ఇస్తూ తాను నిజాయితీ గల అధికారిగా వారిని నమ్మించి మన్ననలు పొందుతున్నారని లేఖలో పేర్కొన్నారు. నల్లగొండ, సూర్యాపేట రెండు జిల్లాలకు ఉన్నతాధికారిగా ఉంటూ ప్రభుత్వం నుంచి పోలీస్ సిబ్బందికి వచ్చే అలవెన్స్‌లు, ఇతర గ్రాంట్లను వారికి ఇవ్వకుండా కాజేస్తున్నట్లు ఆరోపించారు. ఇంటెలిజెన్స్ శాఖ నుంచి జిల్లాకు ప్రతి నెలా రూ. 35 వేలు ఎస్ఆర్ రూపంలో రెండు జిల్లాలకు కలిసి రూ.70 వేలు కేటాయిస్తుండగా, గత ఐదు సంవత్సరాల నుంచి సిబ్బందికి ఇవ్వకుండా ఆ అధికారే తీసుకుంటున్నట్లు సమాచారం. నాలుగు సంవత్సరాల క్రితం సదరు ఆఫీసర్‌కు బిడ్డ పుట్టడంతో పుట్టిన రోజు సందర్భంగా ఏటా నాలుగు తులాల చొప్పున ఇప్పటివరకు పదహారు తులాల బంగారం రెండు జిల్లాల సిబ్బంది నుంచి వసూలు చేసినట్లు లేఖలో ఆరోపించారు.

# సమాచారాన్ని తొక్కిపెట్టాలనుకోవడం దారుణం : కేటీఆర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సుంకిశాల ఘటనపై విజిలెన్స్ నివేదికను సమాచార హక్కు చట్టం కింద ఇవ్వకుండా తొక్కిపెట్టడం దారుణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఒక నిర్మాణ సంస్థ చేసిన ఘోర తప్పిదాన్ని.. దేశ రక్షణకు సంబంధించిన సమాచార హక్కు సెక్షన్లతో ముడిపెట్టి దాచడం మరింత విడ్డూరమని కేటీఆర్ ధ్వజమెత్తారు. మేఘా సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలనే కమిటీ రిపోర్ట్‌ను ప్రభుత్వం రహస్యంగా ఉంచడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ మేఘా కృష్ణారెడ్డికి మధ్య కుదిరిన చీకటి ఒప్పందమే అని కేటీఆర్ పేర్కొన్నారు. సుంకిశాలలో మేఘా సంస్థ నిర్లక్ష్యం వల్ల రిటైనింగ్‌వాల్ కూలి రూ. 80 కోట్ల ప్రజాధనానికి నష్టం వాటిల్లింది. హైదరాబాద్‌లో పెరుగుతున్న తాగునీటి అవసరాలు తీర్చే సంకల్పానికి గండిపడింది. నిర్మాణ లోపం బయట పడుతుందనే భయంతోనే కమిటీ నివేదికను బహిర్గతం చేయడానికి కాంగ్రెస్ సర్కారు జంకుతోంది. సమాచారాన్ని దాచడం అంటే జరిగిన తప్పును ఒప్పుకున్నట్టే కదా అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేఘా సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని దుమ్మెత్తిపోసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్లేటు ఫిరాయించారు. తన జేబు సంస్థగా మార్చుకుని ఢిల్లీ పెద్దల ధనదాహాన్ని తీర్చేందుకు పావుగా వాడుకుంటున్నారు. బ్లాక్‌లిస్టులో పెట్టాల్సిన మేఘా సంస్థకు, మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి రూ.4,350 కోట్ల కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును (%ుబఊఠ జూతీశీ ుబశీ%) కేక్ కోసినట్టు చెరిసగం పంచిపెట్టి భారీ కుంభకోణానికి తెరతీశారు. ఇప్పటికైనా సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను మానుకోవాలని, సుంకిశాల ఘటనపై ప్రభుత్వం చేపట్టిన విచారణ నివేదికను బహిర్గతం

# హైదరాబాద్ తరవాత వరంగల్‌లో రియల్ బూమ్

## క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** హనుమకొండ జిల్లాలో 3వ ఎడిషన్ క్రెడాయి వరంగల్ ప్రాపర్టీ షోను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. క్రెడాయి ప్రాపర్టీ షో మూడవ ఎడిషన్ వరంగల్ లో విజయవంతంగా నిర్వహిస్తున్న క్రెడాయి ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ, కాజీపేట మూడు సిటీ లు కలిసి అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు.. ఇటీవలే ఈ ప్రాంతంలో ఆరు వేల కోట్లతో ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రాపర్టీ షో జరుగుతుంది అంటే వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంత వాసులు తాము కోనాలనుకున్న ప్రాపర్టీ ఎక్కడికో వెళ్లకుండా ఇక్కడే మనకి నచ్చింది తీసుకోవచ్చన్నారు . ఉత్తర దక్షిణ భారతదేశంలో కలిపే రైల్వే జంక్షన్లు వరంగల్ లో ఉన్నాయని, రాబోయే కాలంలో వరంగల్ నగరానికి ఎయిర్‌పోర్ట్ రాబోతుందని, వైద్య రంగంలో కాకతీయ మెడికల్ కాలేజి ఎంజీఎం లాంటి ప్రభుత్వ హాస్పిటల్ లు ఉన్నాయన్నారు. కాకతీయ యూనివర్సిటీ , నిట్ లాంటి విద్యాసంస్థలు ఉన్నాయని, టెంపుల్ టూరిజం లో సమ్మక్క సారలమ్మ ఆలయం , రామప్ప ఆలయం ,వెయ్యి స్థంభాల గుడి ఉన్నాయన్నారు. వరంగల్ హనుమకొండ కాజీపేట లో మరింత అభివృద్ధి చెందడానికి చుట్టూ జాతీయ రహదారులు ఉన్నాయని, క్రెడాయి

## ఎడిటోరియల్



**మి**గిలిన దేవతా కళ్యాణోత్సవాలతో పోలిస్తే గోదా రంగనాథుల కళ్యాణం ప్రత్యేకతకు రెండు కారణాలు ఉన్నాయి. గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి, ఆ ఆచరించిన దాన్ని మన దాకా ఆచరించేట్టుగా చేసింది అందుకే 'పాడియరుళవల్ల పల్-వళై యాయ్' అని అంటుంటాం కదా. తాను ఆచరించిన దాన్ని ఎంతో కాలం దాక ఆచరించగలిగేట్టుగా ప్రబంధాన్ని అందించింది. అది గోదాదేవి గొప్పతనం. ఇది వరకు ఇలాంటి వ్రతాన్ని గోపికలు చేసారు కానీ వారు తరువాతి వారికి ఏమి అందించలేదు శ్రీకృష్ణుని అనుభవాన్ని పొంది ఊరుకున్నారు. గోదాదేవి ఒక్కో పాటలో మనం ఏం తెలుసుకోవాలి, ఎలా

# కృష్ణుడి సేవలో తరించిన గోదాదేవి

### విగ్రహరూపంలో స్వామిని పరిణయామాడిన మహాసాధ్వి

### సంక్రాంతిక ఇముందు ఏటా గోదా కళ్యాణం ప్రత్యేకం

తెలుసుకోవాలి, ఎలా ఆచరించాలో చెప్పింది. సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుణ్ణి తనవంటి కదిలే రూపంలోనే వివాహ మాడారు వారి అవతారాల్లో. కానీ గోదా దేవి మానవకన్యగా ఉంటూ

విగ్రహ స్వరూపుడైన రంగనాథున్ని వివాహమాడింది. తన ఆచరణతో విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలేట్టు చేసుకుంది. ఇదే అమ్మవారి యొక్క గొప్పతనం. మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని, అది దైవమని విశ్వసించి, మనం చెప్పినట్లుగా మనం పిలిచినట్లుగా అది కదల గలుగుతుంది, పలకగలుగుతుంది అనే విశ్వాసాన్ని ఆండాళ్ తల్లి నిరూపించి చూపించింది. 'ఉలగనిల్ తోత్రమాయ్ నింద్ర శుడరే తుయిలెరాయ్', అంది అమ్మ అంటే లోకంలో కంటికి కనిపించేట్టుగా విగ్రహరూపంలో ఉండే భగవంతుడా! ఆ విగ్రహ రూపంలో నీ ప్రభావము అనుపమానము, అసమానము అని విశ్వసిస్తున్నాను అని చెప్పి భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. అంతే కాదు స్వామి విగ్రహరూపంలో ఉన్నా ఆయన్ని నిర్బందించి, బంధించి, ఆయన్ని పొందింది. అందుకే ఎక్కడో శ్రీవిల్లిపుత్తూరులో ఆంధాళ్ ఉంటే, శ్రీరంగంలో ఉన్న స్వామి స్పందించి అర్చకులని, రాజుని అమ్మని తీసుకురమ్మని ప్రేరేపించి రప్పించుకున్నాడు. విగ్రహంలో ఉన్న స్వామితో వివాహమని తెలియగానే జనాలు తండోపతండాలుగా తరలి వచ్చి ఆశ్చర్యపోయినందుకే ఆ వీధికి చిత్రవీధి అనే పేరు ఏర్పడిపోయింది. తరువాత వీది ఉత్తరవీది, అక్కడ ఉన్న స్వామి అమ్మని వివాహమాడి గోదాదేవిని తనలో చేర్చుకున్నాడు. మానవకన్యగా ఉన్న ఆండాళ్ తల్లిని ఉత్సవ మూర్తిగా మలచి తానూ ఉత్సవ మూర్తిగా కలిసి ఉన్నాడు. తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరులో విష్ణుచిత్తుడనే భక్తుడు ఉండేవాడు. ఈ విల్లిపుత్తూరులోనే శ్రీకృష్ణుడు, మర్రి ఆకు మీద తేలియాడుతూ లోకాన్ని రక్షించాడని నమ్మకం. అందుకే ఇక్కడి ఆలయంలోని ప్రధాన దైవం ఆ చిన్నికృష్ణుడే. విష్ణుచిత్తుడు నిత్యం ఆ కృష్ణునికి పుష్పమాలలని అర్పిస్తూ ఉండేవాడు. ఆయనను విష్ణుభక్తులైన ఆళ్వారులలో ఒకరిగా ఎంచి, ఆయనకు పెరియాళ్వారు అంటే - పెద్ద ఆళ్వారు అన్న గౌరవాన్ని కూడా అందించారు. అలాంటి పెరియాళ్వారు ఒకసారి తులసి మొక్కల కోసం పాదులు తీస్తుండగా ఒక పాప కనిపించింది. ఆమెను సాక్షాత్తూ భగవంతుని ప్రసాదంగా భావించి ఆమెను పెంచుకోసాగాడు విష్ణుచిత్తుడు. ఆమెకు 'కోదై' అంటే - పూలమాల అన్నపేరుతో గారాబంగా పెంచసాగాడు విష్ణుచిత్తుడు. ఆ పేరే క్రమంగా గోదాగా మారింది. గోదాదేవి చిన్ననాటి నుంచి కృష్ణుడి లీలలను ఆడుతూపాడుతూ పెరిగిందే. యుక్తవయసు వచ్చేసరికి ఆ భక్తి కాస్తా ప్రేమగా మారిపోయింది. కళ్లుమూసినా, తెరిచినా ఆ నల్లనివాడే కనిపించసాగాడు. తన చుట్టూ ఉన్న స్నేహితురాళ్లంతా ఒకప్పటి గోపికలనీ, తానుండే విల్లిపుత్తూరు ఒకనాటి గోకులమని భావించసాగింది. అంతేకాదు! తన తండ్రి విష్ణుచిత్తుడు రోజూ భగవంతుని కోసం రూపొందించే మాలలను ముందు తనే ధరించి, తనలో ఆ కృష్ణుని చూసుకుని మురిసిపోయేది. ఈ దృశ్యం ఒకరోజు విష్ణుచిత్తుని కంట పడనే పడింది. తన కూతురు చేసిన పని వల్ల ఇన్నాళ్లూ ఆ దేవదేవుని పట్ల అపచారం జరిగిందని బాధపడ్డాడు. కానీ ఆ రోజు కృష్ణుడు అతనికి కలలో కనిపించి, గోదాదేవి సాక్షాత్తూ భూదేవి అవతారమేననీ, ఆమె వేసుకున్న మాలలను ధరించిడం వల్ల తనకు అపచారం కాదు కదా, ఆనందం కలుగుతుందనీ తెలియచేశాడు. ఇలాంటి సంఘటనలన్నీ గోదా మనసులో కృష్ణప్రేమని మరింతగా పెంచాయి. ఇలా సాగుతున్న గోదాదేవి ప్రేమకు, ఆ కృష్ణుడు లొంగక తప్పలేదు. దాంతో ఆయన విష్ణుచిత్తునికి కనిపించి, గోదాదేవిని శ్రీరంగానికి తీసుకురమ్మనీ? అక్కడ రంగనాథునిగా వెలసిన తాను గోదాదేవిని వివాహం చేసుకుంటాననీ చెప్పాడు. శ్రీరంగంలోని ఆలయ అర్చకులకు కూడా ఈ విషయాన్ని తెలియచేశాడు. కృష్ణుని ఆదేశాలను విన్న విష్ణుచిత్తుని సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. వెంటనే గోదాదేవినీ, విల్లిపుత్తూరులోని ప్రజలనూ తీసుకుని శ్రీరంగానికి బయల్దేరాడు. అక్కడ వారి రాక గురించి ముందే తెలిసిన అర్చకులు వారిని ఆలయంలోకి తీసుకువెళ్లారు. పెళ్లికూతురిగా గర్భగుడిలోకి ప్రవేశించిన గోదాదేవి,

అందరూ చూస్తుండగా ఆ రంగనాథునిలో ఐక్యమైపోయింది. ఇదంతా మకర సంక్రాంతికి ముందు భోగిరోజు జరిగింది. అందుకే ప్రతి వైష్ణవాలయంలో భోగినాడు గోదాదేవికి, విష్ణుమూర్తితో కళ్యాణం జరుపుతారు.

**భా**రతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి స్వామి వివేకానంది. ఆయన ఎప్పుడూ యువతను మేల్కొల్పుతూనే ఉంటారు. ముఖ్యంగా యువతకోసం ఆయన ఎంతో తపించారు. భారతదేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని. యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారు. అందుకే 'డబ్బు లేని వాడు కాదు జీవితంలో ఒక ఆశయం అంటూ లేని వాడు అసలైన పేదవాడు అంటారు'వివేకానంద. ఆయన ఎప్పుడు కూడా 'గొర్రెలలా కాదు సింహంలా ధైరంగా బ్రతకమని' దేనికి భయపడవద్దని అంటారు. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన కొంతమంది యువకులను నాకు అప్పగిస్తే ఈ దేశం స్వరూపాన్నే మార్చేస్తాను' అని స్వామిజీ తరచూ అనేవారు. మన దేశంలో యువత మనసులో స్ఫూర్తి నింపినవారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయన పుట్టినరోజు జనవరి 12 ను 'నేషనల్ యూత్ డే' గా జరుపుకుంటారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్దేశం

సామరస్యాన్ని గురించి, వైవిధ్యాన్ని గురించి వివరించాడు. ప్రాచీన కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో దాడులు ఎదుర్కొన్న నుంచి ఇజ్రాయెలీలు, పార్సీలు వంటివారిని స్వీకరించి హృదయాలకు లో జరగబోయే సర్వమత మహా సభలకు వెళ్లాలని, అక్కడ భారతదేశ గొప్పతన్నాని, ఆధ్యాత్మికను చాటి చెప్పాలనుకున్నారు. అలా షికాగో ద్వారా భారత ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారు. 1893 సంవత్సరం



# జాతిని జాగృతం చేసిన స్వామి వివేకానంద !

చేశారు. జీవితం నిరాశ నిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయ భ్రాంతులకు గురైనపుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్ళి ఏమిచెయ్యాలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నపుడు ఒక్కసారి స్వామి వివేకానందకి సంబందించిన పుస్తకాలు, సూక్తులను చదవండి. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగు తుంది. జీవితానికి అసలైన అర్థం తెలుస్తుంది. నిద్రాణమై ఉన్న భారత జాతిని మేల్కొలిపిన ఆ మహనీయుడు, యుగ పురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచే ఉంటారు. అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేయడం ద్వారా భారత కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద. యువత తమ తెలివితేటలతో ఆధునిక భారత నిర్మాణానికి పూనుకోవడం ద్వారానే ఆయనకు నివాళి అర్పించగలదు.. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. అతని వాగ్దాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఆయనే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో 1893 లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. తిరిగి భారత దేశం వచ్చిన వివేకానంద రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ఇంతటి ఘనత సాధించిన స్వామి వివేకానంద కేవలం ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా ప్రకటించింది. వివేకానందుడు తన సందేశంలో భారతదేశ మత హత్తుకున్న భారతదేశానికి చెందినవాడినని గర్విస్తున్నానన్నాడు. వివిధ మార్గాల ద్వారా సాగిన మానవులంతా భగవంతుణ్ణి చేరుకుంటారని చెప్పే హిందూ సూక్తులను, భగవద్గీత శ్లోకాన్ని ప్రస్తావించాడు. చారిత్రకంగా ఎన్నో నాగరికతలు, దేశాలను నాశనం చేసిన మూఢభక్తి, మతతత్వాలను సర్వమత సమ్మేళనం దూరం చేస్తుందని విశ్వసిస్తున్నట్టు చెప్పాడు. తరవాత రామకృష్ణ పరమహంస సాహచర్యంలో జీవితం గడిపాడు. రామకృష్ణ

పరమహంస నుంచి నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నాడు. అలా చదువుకుంటూనే మెల్లగా సన్యాస మార్గంలోకి నడిచాడు. కుటుంబ కష్టాలను ఈదుస్తున్న సమయంలోనే 1886లో రామకృష్ణ పరమహంస మరణించారు. రామకృష్ణులవారు చనిపోయిన తరువాత ఆయన శిష్యులందరూ కలిసి ఒక మఠాన్ని ఏర్పాటు చేసుకుని అందులో ఉండేవారు. వాళ్ళకి నరేంద్రుడు నాయకుడిగా ఉండేవారు. కొంతకాలం తరువాత వివేకానంద దేశమంతటా పర్యటించాలనుకున్నారు. భారతదేశమంతటా ప్రయాణించి భారతీయుల స్థితిగతులను ప్రత్యక్షంగా చూసారు. ఆ సమయంలో పేదవాళ్ళ పరిస్థితి చూసి చలించి పోయారు. భారత దేశం బానిసత్వంలో మగ్గిపోవడానికి, మూఢనమ్మకాలే కారణమని గుర్తించారు. భారతదేశంలోని వివిధ మతాలను వాటి తత్వాలలను అర్థం చేసుకున్నారు. భారతీయ ఆద్యాత్మిక సందేశాన్ని ఇతర దేశాలకు అందించాలనుకున్నారు. అలా దేశమంతా పర్యటిస్తూ చివరికి కన్యాకుమారి చేరుకున్నారు. అక్కడ సముద్రంలో కొంత దూరంలో కనపడుతున్న ఒక చిన్న కొండ లాంటి ప్రదేశానికి ఈదుకుంటూ వెళ్లి అక్కడ మూడు రోజుల పాటు ధ్యానం చేసారు. ఆ ధ్యానంలో తాను ఇన్ని రోజుల నుండి చుసిన వాటిని స్పష్టంగా అర్థం చేసుకున్నారు. పాశాత్య దేశాలకు వెళ్లి భారతదేశపు గొప్పతన్నాని చాటాలని అలాగే తిరిగి వచ్చిన తరువాత నిరాశ నిస్పృహలతో నిండిపోయిన భారతీయులను మేల్కొలపాలని నిర్ణయించు కున్నారు. అయితే చికాగో సెప్టెంబర్ 11 న తేదీన ప్రారంభమయ్యాయి. ఇతర మతాలకు చెందిన గొప్ప గొప్ప వాళ్ళందరూ.. సూటు బూట్లతో రెడీ అయ్యి ఉంటారు. కానీ వివేకానంద దుస్తులు, వేషధారణ చూసి ఆయన్ని ఎవరూ కూడా గౌరవించలేదు. చులకనగా చూస్తారు. సభలో ఒక్కొక్కరుగా లేచి వాళ్ళ మతాల గొప్పతనం గురించి మాట్లాడుతుంటారు. చివరగా స్వామి వివేకానంద వంతు రానే వచ్చింది. స్వామిజి నిల్చుని గంభీరమైన గొంతుతో 'అమెరికా దేశపు సోదర సోదరీ మణులారా' అని పలకరించే సరికి ఆ ఒక్క పిలుపికి సభలో ఉన్న 4000 మందికి పైగా జనం లేచి 2 నిమిషాల పాటు ఆగకుండా చప్పట్లు కొట్టారట. అప్పటి వరకు అందరు 'లేడీస్ అండ్ జెంటిల్ మెన్' అంటూ స్పీచ్ మొదలు పెట్టారు కానీ వివేకానంద సోదర సోదరీమణులారా అని పలకరించేసరికి ఆ పిలుపులో ఆత్మీయత వాళ్ళ హృదయాలను తాకింది. ఏ స్వార్థం లేని పిలుపుకి కొంతమంది కన్నీరు కూడా కార్చారు. ఆ చప్పట్ల శబ్దం ఆగిన తరువాత ఆయన భారతదేశ గొప్పతనం గురించి మన దేశంలో ఆధ్యాత్మికత, సనాతన దర్మం, సంస్కృతి, సంప్రదాయాల గురించి ప్రసంగించారు. దానితో సభ మొత్తం చప్పట్లతో మారుమోగిపోయింది. సభలో ఉన్న మేధావులు, గొప్ప గొప్ప వాళ్లంతా తమ స్థాయిని కూడా మర్చిపోయి చిన్న పిల్లల్లా ఎగబడుతూ స్టేజి వద్దకు వచ్చి స్వామిజీకి షేక్ హ్యాండ్ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. అప్పటి వరకు భారత దేశం అంటే, మూఢ నమ్మకాలతో, చెట్లకు పుట్లకు పూజలు చేసే ఒక అనాగరికమైన దేశం అనే భావన ఉన్న వాళ్లందరికీ భారత దేశం పట్ల ఉన్న అపోహలను తొలగించారు. గౌరవం కలిగేలా చేసారు. భారత దేశపు స్థాయిని పెంచారు. ఆ తరువాత కూడా చాలా కాలం పాటు దేశమంతా పర్యటిస్తూ ప్రసంగాలు చేస్తూ, రామకృష్ణ మఠాన్ని అభివృద్ధి చేస్తూ వచ్చారు. 1902 సంవత్సరం జులై 4 తేదీన రాత్రి 9 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.

(ఆధ్యాత్మిక చింతన)

# మహాకుంభమేళా విశిష్టత వేరు

### త్రివేణి సంగమంలో స్నానాలు పరమపవిత్రం

**మ**హాకుంభ మేళా..12 సంవత్సరాలకోసారి వచ్చే హిందువుల మహా సమ్మేళనం. ఇది ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్, హరిద్వార్, నాసిక్, ఉజ్జయినలలో మహాకుంభ మేళా నిర్వహిస్తారు.. జనవరి 13 సంక్రాంతి రోజు ప్రారంభమై ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ మహాకుంభ మేళాకు దేశ విదేశాల నుంచి 40 కోట్ల హిందువులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ హిందూ మహా సమ్మేళనానికి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు..గంగా, యమునా , సరస్వతి నదుల సంగమం అయిన త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు చేస్తారు. 2025 మహాకుంభమేళా 20258 మహా కుంభమేళా అన్ని కుంభమేళాలలో అత్యంత పవిత్రమైనది. ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. ప్రత్యేకమైన ఖగోళ పరిణామాలు జరిగే గొప్ప కార్యక్రమంగా భావిస్తున్నరు. దాదాపు 400 మిలియన్ల మంది సందర్శకులు, హిందువులు వస్తారని తెలుస్తోంది. ఇది సాధారణ కుంభమేళా కంటే చాలా ఎక్కువ. 2025 మహాకుంభమేళా లాంటిది తిరిగి 2169 వరకు జరగదు. ఈకుంభ మేళాలో పాల్గొని భక్తులకు మంచి అనుభూతిని కలిగిస్తుందని మేళా నిర్వాహకులు చెబుతున్నారు.జ్యోతిష్య శాస్త్ర కారకాలు, ముఖ్యంగా గురు గ్రహం, సూర్యుని స్థానాలు ఈ పవిత్రమైన పండుగ సమయాన్ని నిర్ణయిస్తాయని చెబుతున్నారు. ఈ మహా కుంభమేళా సమయంలో స్నానం చేయడం వల్ల పాపాలు తొలగిపోయి మోక్షం లభిస్తుందని భక్తులు నమ్ముతారు. జనవరి 13 పౌష్ పూర్ణిమతో ప్రారంభమై ఫిబ్రవరి 26 మహా శివరాత్రితో ముగస్తుంది. మహా కుంభమేళా ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించ బడుతుంది.ఇది అత్యంత పవిత్రమైనది. పూర్ణ కుంభమేళా: నాలుగు ప్రదేశాలలో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. అర్ధ కుంభమేళా ప్రయాగ్‌రాజ్ ,హరిద్వార్‌లలో ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. మాఘ మేళా: మాఘ మాసంలో (జనవరి--ఫిబ్రవరి) ప్రయాగ్‌రాజ్‌లో సంవత్సరానికోసారి జరుగుతుంది.

**సం**క్రాంతి ముందు వాతావరణం మబ్బుగా ఉంటుంది. చలికూడా తీవ్రంగానే ఉంటుంది. అయితే రాబోయే కొద్ది రోజుల్లో.. అంటే సంక్రాంతి పండుగ తర్వాత తుఫాన్ ఏర్పడే అవకాశం ఉందని కేరళ వాతావరణ శాఖ స్పష్టం చేసింది. కేరళ వాతావరణ శాఖ రిలీజ్ వెదర్ రిపోర్టులో ఈ మేరకు వివరించింది. ఈ నెలాఖరులో బంగాళాఖాతంలో, హిందూ మహా సముద్రంలో తుఫాన్ ఏర్పడే సూచనలు ఉన్నాయని.. అందుకే వాతావరణంలో విపరీతమైన మార్పులు అని వెల్లడించింది. ప్రస్తుతం కేరళ రాష్ట్రంలో కొన్ని రోజులుగా వేడి వాతావరణం ఉందని.. సంక్రాంతి పండక్కి చలిగాలులు వీస్తాయని వెల్లడించింది. బంగాళాఖాతం, హిందూమహా సముద్రం నుంచి భూ వాతావరణంలోకి గాలులు పెరిగాయని.. ఈ ప్రభావంతోనే చలి తీవ్రత విపరీతంగా పెరుగుతుందని కేరళ వెదర్ రిపోర్ట్ వెల్లడించింది.కేరళ వాతావరణ శాఖ నివేదికల ప్రకారం.. బంగాళాఖాతం, హిందూ మహాసముద్రంలో రానున్న వారం రోజుల్లో అల్పపీడనం ఏర్పడ నుందని.. ఇది బలపడి వాయుగుండంగా మారనుందని తెలిపింది. ఈ అల్ప పీడన ప్రభావంతో

# వాతావరణంలో మార్పులు



జనవరి 12, 13 తేదీలలో కేరళలో ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుండటంతో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, వేటకు వెళ్లొద్దని సూచించింది. కేరళ,-కర్ణాటక, లక్షద్వీప్ తీరాల్లో చేపల వేటకు ఎలాంటి అంతరాయం ఉండదని కేంద్ర వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి బంగాళాఖాతం దానిని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలలో గంటకు 35 నుండి 45 కి.మీ వేగంతో కూడిన బలమైన గాలులు వీస్తాయని.. దీని ప్రభావంతో కేరళ, తమిళనాడులో అక్కడకక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది వెదర్ డిపా÷-టం÷-మెంట్. అలాగే, 11, 12వ తేదీన దక్షిణ తమిళనాడు తీరం, గల్ఫ్ ఆఫ్ మన్నార్‌లోని కన్యాకుమారి ప్రాంతంలో గంటకు 35 నుండి 45 కిమీ వేగంతో బలమైన గాలులు వీస్తాయని తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్ప పీడనం సంక్రాంతి పండుగ లోపు బలపడి వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని.. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వాయుగుండం తీవ్రమై తుఫాన్ గా మారే అవకాశం ఉందని కేరళ వాతావరణ శాణ అంచనా వేసింది.

# అధికార దాహంతో ముఖ్యమంత్రి విమర్శిస్తున్న కేటీఆర్

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని విమర్శిస్తే ఆకాశం మీద ఉమ్మేసినట్టే

## టి పి సి సి నాయకులు బట్టు జగన్ యాదవ్

క్రైమ్ మిర్రర్ నాంపల్లి: భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డికి లేదని బీజేపీ లో ఉంటూ ఐసీఐసిఐ బ్యాంకు లో చేసినా అవినీతి కేసు బయటపడకుండా పదవి కోసం బి ఆర్ ఎస్ లోనికి మారిన అవకాశ వాది రావులది అని, యువజన కాంగ్రెస్ ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీగా, వివిధ రాష్ట్రాలకు ఇన్చార్జి గా, టి పి సి సి ఉపాధ్యక్షుడిగా , టిపిసిసి మీడియా కమ్యూనికేషన్ అధ్యక్షుడిగా వివిధ హెూదాలో కాంగ్రెస్ పార్టీలో పని చేసిన ఘన చరిత్ర చామల కిరణ్ కుమార్ రెడ్డిదని వారి పనితీరును చూసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భువనగిరి ఎంపీగా అవకాశం కల్పిస్తే భువనగిరి నియోజకవర్గ ప్రజల మన్ననలు పొంది రెండు లక్షల యాబై వెయ్యిల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన ఘనత మా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దని టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్ అన్నారు. శ్రీధర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే తగిన బుద్ది చెప్తామని ఆయన హెచ్చరించారు. నాడు బీజేపీలో ఉంటూ కిషన్ రెడ్డి మెప్పు కోసం కేటీఆర్ ను నేడు కెటిఆర్ మెప్పు కోసం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతున్నాడని, కేటీఆర్, హరీష్ రావు మోచేతి నీళ్ల తాగుతూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే నడి బజారుల నిలబెడుతామన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పనులు చేయచేతకాక, సంవత్సరంలోనే కాంగ్రెస్ ఇచ్చినా హామీలను నెరవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ చూసి కెటిఆర్ అధికార దాహంతో విమర్శిస్తున్నారు. చేసిన తప్పు బయటపడంతో జైలు తప్పదని తెలిసి బిఆర్ఎస్ కార్యకర్తలను రెచ్చగొట్టేలా లొట్టపిసి కేసు లోటపీస్ ముఖ్యమంత్రి అంటూ హేళనగా మాట్లాడుతున్న కెటిఆర్ ను




తెలంగాణా సమాజం అసహ్యించుకుంటుంది. అలాంటి కెటిఆర్ మెప్పు కోసం రావుల శ్రీధర్ రెడ్డి మా ఎంపీ నీ అడ్డగోలుగా మాట్లాడుతూ విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు.

# స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు...!

## మాజీ ఆర్కతల సర్పంచ్ వడ్డె రాములు..!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** దేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని మాజీ ఆర్కతల సర్పంచ్ వడ్డె రాములు అన్నారు. శనివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ నేడు స్వామి వివేకానంద జయంతిని సందర్భంగా వారికీ వివేకానంద జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. స్వామి వివేకానంద ఇచ్చినటువంటి సూక్తులు యువతను చాలా ప్రభావితం చేశాయని, బలమే జీవనం బలహీనతే మరణం, యువత మేలుకో లక్ష్యాన్ని చేరేవరకు విశ్రమించొద్దని, ఎగిసిపడే అలలే నాకు ఆదర్శమని,పడతాయని కాదు పడి లేచినందుకు అని, మందలో ఒకరిగా కాకుండా వందలో ఒకరిగా ఉండాలని వివేకానందుడు అన్నాడని తెలిపాడు. ప్రతి ఒక్కరూ స్వామి సూక్తులను తూచా తప్పకుండా పాటించాలని చెప్పారు.

# అభివృద్ధిని కాంక్షించే వ్యక్తిని : గూడెపు ఇంద్రసేన



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బడంగ్పేట్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలో గల కమ్మ గూడెంలో సీసీ రోడ్డు పనులు, డ్రైనేజ్ రోడ్డు పనులను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన. రాజకీయ ఉనికి కోసం చిల్లర రాజకీయాలు చేసే వారిని ప్రజలు ఎప్పుడూ నమ్మరని తన డివిజన్ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కార దిశగా పనులు చేపడుతున్నామని అందులో భాగంగానే అభివృద్ధి పనులకు గతంలో నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తున్నామని కార్పొరేటర్ గూడేపు ఇంద్రసేన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు, చారి, శివ, కమ్మగూడ వాసులు పాల్గొనడం జరిగింది.

# బీజేఎంసీలో చిరు వ్యాపారుల వ్యాపారాలపై కూల్చివేతలు దారుణం : నల్లగొప్పుల హరీష్ గౌడ్








**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వ్యాపారస్తులు మీద అధికారులు దౌర్జన్యం చూపడం బాధాకరమని కార్పొరేషన్ నాయకులు నల్లగొప్పుల హరీష్ గౌడ్ అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలో అధికారుల దౌర్జన్యానికి చిరు వ్యాపారులు బలయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ లో చిరు వ్యాపారుల వ్యాపారాలను కూల్చివేయడాన్ని ఆయన ఖండించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూల్చివేతలు జరిగిన సంఘటన చాలా బాధాకరమని, దురదృష్టకరమని మండిపడ్డారు. చిరు వ్యాపారస్తుల మీద అధికారులు ఈ విధంగా జులూమ్ చూపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కనీసం వారి సామాగ్రిని ఖాళీ చేసుకునే వెసులుబాటు సమయం ఇవ్వకుండా, తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో లక్షల విలువ చేసే సామాన్లు నాశనం చేసి వారి పొట్ట మీద కొట్టడం సరైన పద్ధతి కాదన్నారు. వారికి కనీసం ముందుగా నోటీసులు ఇచ్చి, ఖాళీ చేయడానికి కొంత సమయం ఇచ్చి ఉంటే బాగుండేదన్నారు. కోట్ల రూపాయలు దండుకునే బడా బాబులకు వత్తాసు పలుకుతూ పొట్టకూటి కోసం చిరు వ్యాపారాలు చేసుకునే వారిని ఈ విధంగా భయభ్రాంతులకు గురి చేస్తూ, నిర్దాక్షిణ్యంగా వారి వ్యాపారాల మీద, వారి జీవితాల మీద దెబ్బ కొట్టడం సమంజసంగా లేదన్నారు. కార్పొరేషన్ లో అనేక అక్రమ నిర్మాణాలు, కబ్జాలు జరుగుతున్నాయన్నారు. వాటి మీద కూడా ఇదే విధంగా పోలీసు ప్రొటెక్షన్ తీసుకొని అత్యుత్సాహాన్ని చూపిస్తే బాగుంటుందన్నారు. ఈ చిరు వ్యాపారస్తులకు కనీసం ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా ఉండదన్నారు. మరి వీరిని ఏ ప్రభుత్వం, ఏ అధికారులు, ఏ నాయకులు ఆదుకుంటారన్నారు. అధికారులు తీరు మార్చుకోవాలని హితవు పలికారు.

# మణికొండలో టిఆర్ఎస్ తరపున సమస్యల పరిష్కారానికి చొరవ : సీతారామ్ ధూళిపాళ



గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాడి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాల అన్నారు. ఇటీవల 18వ డివిజన్ లో నెలకొన్న రోడ్డు సమస్యకు పరిష్కారం చూపాలని మున్సిపల్, జలమండలి అధికారులకు టిఆర్ఎస్ పార్టీ తరపున కోరడంతో స్పందించిన వారు ఎట్టకేలకు పరిష్కారానికి చర్యలు తీసుకున్నారన్నారు. ఈ మేరకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైప్ లైన్ రోడ్ లో గల లాలమ్మ గార్డెన్, హుడా కాలనీ కూడలిలో రహదారి గుండా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనేక ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ మేరకు పార్టీ నాయకులు బుద్దోలు బాబు, మాల్యాద్రి నాయుడు, అందె లక్ష్మణరావు, సంగం శ్రీకాంత్, శ్రీనివాస్ చారిలు సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. దీంతో అధికారులతో చర్చించామని ఫిర్యాదులు చేశామని తెలిపారు. దీంతో స్పందించిన అధికారులు పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదే విధంగా స్థానికంగా ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వెల్లడించారు.

# రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అనుమాన్పదస్థితిలో వ్యక్తి మృతి

గండిపేట్(క్రైం మిర్రర్): ఓ వ్యక్తి అనుమానస్పంద స్థితిలో మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కిస్మత్‌పూర్ నుంచి దర్గాకు వెళ్లే దారిలో ప్రెస్టేజ్ విల్లాస్ సమీపంలో ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా అతడి పేరు జయరాంగా గుర్తించామన్నారు. అనుమానస్పంద స్థితిలో మృతి చెంది ఉన్నాడని తెలిపారపు. క్యూస్ టీమ్ రంగంలోకి దిగి ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా హత్య చేసి తెచ్చి ఇక్కడ పడేశారా, లేక చెట్టుకు ఊరి వేసుకోని తాడు తెగి జయరాం కిందపడి మృతి చెందాడే అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే దాడులు చేస్తారా...

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త, డా.ర్యాకల శ్రీనివాస్

**భువనగిరి, జనవరి 11(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు వారిపై భౌతిక దాడి చేయడానికి ప్రయత్నించి, పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం చాలా సిగ్గుచేటని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. భవిష్యత్తు లో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

# స్మశానవాటిక పనులను పరిశీలించిన మేయర్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బాలాపూర్ మరియు బడంగ్ పేట్ స్మశాన వాటికలలో పర్యటించి స్మశాన వాటికలలో జరుగుతున్న పనులను పరిశీలించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో కమిషనర్ సరస్వతి, డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, బండారి మనోహర్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గౌర శ్రీనివాస్, బంగారు ప్రభాకర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ సూర్య భగవాన్ దేవాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు




**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్‌లోని శ్రీ సూర్య భగవాన్ దేవాలయంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కస్తూరి నరేందర్ పాల్గొని ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సాహితి పది వేల రూపాయల నగదు బహుమతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పాశం మధుసుధన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మంగళారం గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, బోయ రమేష్, ప్రవీణ్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, లలిత, రమాదేవి, పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొన్ననున్న మణికొండ క్రీడాకారులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని పెంచుకోని ఉత్తమ ప్రతిభకనబరచాలని వీఆర్4సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ముఖ్య సలహాదారులు అందె లక్ష్మణ్‌రావు తెలిపారు. స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకోని ఈ నెల 12వ తేదీన నల్లొండ జిల్లా గట్టుప్పల్‌లో లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడల టోర్నమెంట్ జరుగుతుందన్నారు. ఇందులో జిల్లాల వారిగా మొత్తం 16 జట్లు పాల్గొంటాయన్నారు. మణికొండ బాల్ బ్యాడ్మింటన్ సభ్యులు కూడా పాల్గొంటున్నారన్నారు. కెప్టెన్‌గా శ్రీనివాస్‌రావు, జట్టు సభ్యులుగా రమేష్, గోపి, ప్రశాంత్, నవీన్, హసీం, సీతారామరాజు, హరినాథ్‌రెడ్డి, రామ్‌రెడ్డి, శశిధర్‌లు ఉన్నారన్నారు. వారం సమయ పాలనతో కలిసి కట్టుగా ఐక్యమత్యంగా ఆటాడి బహుమతి గెలుచుకోని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దిలీప్‌కక్కడ్ తదితరులున్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన బడంగ్పేట్ మేయర్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బడంగ్ పేట్ 18వ డివిజన్ శ్రీ బాలాజీ టౌన్ షిప్, శుభోదయ కాలని, సిపిఎన్ ఆర్ ఫేస్ 2 కాలనిలో సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి గారులి ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహార్, నాయకులు ప్రతాప్ రెడ్డి, అప్పారావు, నరేందర్ రెడ్డి, సంజీవ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆదర్శ కాలనీ చేనేత సహకార సంఘం(కార్వన్ శాఖ) అధ్యక్షులు పున్న కష్ణ హర్షం వ్యక్తం చేశారు. శనివారం సంఘం ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి చేనేత కార్మికులు పాలాభిషేకం చేశారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత అభయహస్తం పథకాన్ని తీసుకోచ్చిందన్నారు. ఈ పథకం కింద నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం రూ.168 కోట్లు కేటాయించిందన్నారు. రేవంత్‌రెడ్డి తీసుకున్న చోరవ వల్ల ఎంతో మంది నేత కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. చేనేత కార్మికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మూడు పథకాలను అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి చేనేత కార్మికులు ప్రత్యేకంగా ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అవగాహన...




**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** రోడ్ సేఫ్టీ నెలలో భాగంగా శనివారం రోజు మాదాపూర్ ట్రాఫిక్ ఎస్ ఐ టివి. రావు ఆధ్వర్యంలో మాదాపూర్ లోని పర్వత్ నగర్ లో అర్. ఐ. నాగరాజు తో కల్సి వాహన దారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

## సంక్రాంతి ఉత్సవాలు మన సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేస్తాయి

యువ నాయకుడు కార్తీక్ రెడ్డి







**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** సంక్రాంతి ఉత్సవాలు మన సంస్కృతి సాంప్రదాయాలను గొప్పతనాన్ని తెలియజేస్తాయని రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ యువ నాయకులు కార్తీక్ రెడ్డి అన్నారు. భారత రాష్ట్ర సమితి మణికొండ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి ఆధ్వర్యంలో సుమనలిని, అంశుల సహకారంతో సంక్రాంతి ముగ్గుల పోటీలు శనివారం కే.పీ.ఆర్ కాలనీ రోడ్డు నంబర్ 7 లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేత రిటైర్డ్ ప్రొఫెసర్ సుధా మాధవి, ముఖ్య అతిథిగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డిలు పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి రమ్యా రూ. 5000, రెండవ బహుమతి లతా రూ. 3000, మూడవ బహుమతి సంధ్యా రూ. 2000, కంసోలేషన్ ప్రైజెస్ విజయ, వనజలకు అందజేసారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలలో నేటి యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్థానిక బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, అందే లక్ష్మణరావు, బొమ్ము ఉపేందర్ రెడ్డి, సంగం శ్రీకాంత్, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## సంక్రాంతి పండుగకు ఊరు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** సంక్రాంతి పండుగకు తమ స్వంత గ్రామాలకు వెళ్లేవారు తప్పనిసరిగా తమ విలువైన వస్తువులు, ఆభరణాలు బ్యాంకు లాకర్లలో గాని, లేక తమ వెంటనే తీసుకెళ్లాలని ఊరికి వెళ్లే ముందు పాల వారికి, పేపర్ వేసేవారికి ఇంటికి రావద్దని చెప్పాలని ప్రతిఒక్కరు తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు పెట్టుకొని వాటిని మొబైల్ కు కనెక్టు చేయనుకొని తరచుగా చూసుకోవాలని ఊరు వెళ్లే ముందు చుట్టు ప్రక్కలవారికి, లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని వీలైతే నమ్మకమైన వాచ్ మెన్ ను పెట్టుకోగలరని మీ ప్రయాణ సమాచారాని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయవద్దని లేకుంటే ఇట్టి సమాచారాని అదనుగా చేసుకొని నేరస్తులు దొంగతనాలకు పాల్పడేందుకు అవకాశం కల్పించిన వారు అవుతారని బాలాపూర్, మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్స్ సుధాకర్, నాగరాజు ఇట్టి సూచనలను ఆటో ద్వారా ఆడియో ప్లే చేస్తూ కాలనీ లలో తిప్పుతూ ప్రజల్లో తమ భద్రతపై అవగాహన కల్పిస్తున్నారు.

## మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ ఆధ్వర్యంలో నస్తీపూర్ " ప్రీమియర్ లీగ్ 2" గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 11 :** శనివారం నాడు హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామంలో 'నస్తీపూర్ ప్రీమియర్ లీగ్ 2' గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మెదక్ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రఘు టాస్ వేసి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రియాజ్ అలీ పాల్గొని ఇరుజట్లకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా మెదక్ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ మాట్లాడారు. క్రీడలు వల్ల యువకులకు ఉల్లాసం ఉత్సాహం కలిగిస్తుందని ఆయురారోగ్యాలకి మంచిదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ ని తన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాని తెలిపారు. అదేవిధంగా 11, 12 తేదీల్లో క్రికెట్ టోర్నమెంట్లు జరుగుతుందని అని అన్నారు. అదేవిధంగా 13, 14 రోజున కబడి టోర్నమెంట్ కూడా గ్రామ స్థాయిలో మొట్ట మొదటి సారిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 15 తేదీ కనుమ పండుగ రోజున నస్తీపూర్ గౌరవ గ్రామ మహిళలకి కూడా రెండవసారి ముగ్గుల పోటీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా %చీ వా ఖ ×% జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లి గారి సాయి మరియు నస్తీపూర్ గ్రామ క్రికెట్ జట్లు వివిధ కెప్టెన్లు గణేష్, నర్సింలు, ప్రవీణ్, అనిల్, చోటు వివిధ జట్ల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకర్ ఢీకొని శంకర్ పల్లి వాసి మృతి

### ట్యాంకర్ అతివేగం వల్లే ప్రమాదం.

### శంకర్ పల్లి గణేష్ నగర్ కి చెందిన అశోక్ మృతి.





**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో గణేష్ నగర్ కి చెందిన అశోక్ పని నిమిత్తం శంకర్పల్లి నుంచి పటాన్చెరు తన ద్విచక్ర వాహనంపై వెళ్లి పని ముగించుకొని తిరిగి వస్తుండగా భానుర్ నందిగామ మధ్యలో ట్యాంకర్ అతివేగంగా వచ్చి బండిని ఢీ కొట్టి రోడ్డుపై పడిపోయిన అశోక్ పైనుంచి వెళ్ళగా అశోకడికక్కడే మృతి చెందాడు కుమారుడు రెండు కాళ్లు ఫ్యాక్టరీ దగ్గరలో గల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు అశోక్ కి భార్య కూతురు కుమారుడు ఉన్నారు ఈ ప్రమాదం ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే జరిగినట్టు స్థానికులు చెప్తున్నారు.





## ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలి

### కానీ వారి గోసలు కాదు

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు.

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ లో మునిసిపల్ అధికారులు బుల్డోజర్లతో చిరు వ్యాపారుల షాపులు ధ్వంసం. బాధితులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజు. చిరు వ్యాపారులు వీధిన పడడంతో స్పందించి హుటా హుటిన బాధితులతో కలిసి ధర్నా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రావుల కోళ్ల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలి గాని వారి గోసలు కాదని మండిపడ్డారు పేదల షాపులను బుల్డోజర్లతో కూల్చివేయటము ఏమిటని ప్రశ్నించారు తాము చిరు వ్యాపారులకు అండగా ఉంటామని తెలియజేశారు. చిరు వ్యాపారులు నాగరాజుతో తమ బాధను గోడును వెల్లబోసుకున్నారు కూల్చివేతలతో తమకు జరుగుతున్న నష్టం గురించి కంటతడి పెట్టారు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలకు పాల్పడుతున్నారని తమకు జరిగిన నష్టానికి బాధ్యులు ఎవరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ఏదో చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ పొట్ట పోసుకుంటున్న తమకు తమను ఈ విధంగా నడిరోడ్డు పైన పడేయడం ఏంటని చిరు వ్యాపారులు కంటతడి పెట్టారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఆర్టీఏ అధికారుల కోరడా...



**గండిపేట్(క్రైం మిర్రర్):** ని బ ం ద న ల ు పా టి ం చ క ు ం డా ప్రయాణికుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల పై ఒక్కసారిగా అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 16 ప్రూవేట్ ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేసి ఒక బస్సును సీజ్ చేశారు. రాజేంద్రనగర్ పరిధిలోని ఆరాంఘర్ బెంగళూర్%-%హైదరాబాద్ జాతీయ రహదారిపై శనివారం రంగారెడ్డి జిల్లా ఆర్టీఏ డిప్యూటీ కమీషనర్ సదానంద ఆధ్వర్యంలో నిర్వహించారు. తెల్లవారుజాము 4 గంటల నుంచి ఈ తనిఖీలను నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 16 బస్సులపై కేసులు నమోదు చేసి వాటిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న వాటిపైనే దృష్టిపెట్టామన్నారు. పర్మిట్ మించి ప్రయాణికులను అలో చేయడం, తెలంగాణకు టాక్స్ ఎగ్గొట్టడం, ప్రయాణికుల లిస్ట్, ప్రయాణికుల ఇక్కట్లపై దృష్టిపెట్టామన్నారు. చెన్నై, తిరువంతపురం, పాండిచేరి, మంగళూరు, మైసూరు, కన్యాకుమారి, బెంగళూరు నుంచి హైదరాబాద్ వస్తున్న బస్సులను ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను గుర్తించి కేసులు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# భూ'భారతితో రైతన్నకు మేలు : కె ఎల్ ఆర్

**రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం**

**భూ సమస్యలు లేని తెలంగాణ కావాలని కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష**

**శ్రీ వెంకటేశ్వరా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కె ఎల్ ఆర్**



**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** పల్లె నుంచి పట్నం వరకు భూ సమస్యలు తీర్చేందుకు కొత్త భూ చట్టం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగాకె ఎల్ ఆర్ మాట్లాడుతూ... భూ యాజమాన్య హక్కుల చట్టం (ఆర్ ఓ ఆర్ ) 2020 వల్ల తెలంగాణ ప్రజానీకం మొత్తం ఇబ్బందులు ఎదుర్కొందని గుర్తు చేశారు. బిఆరెస్ అక్రమార్కులు, భూకబ్జాదారులకు చుట్టంగా మారిన ధరణి కోరలు పీకి..భూ'భారతి చట్టం-2025 రూపొందించినట్లు తెలిపారు. ప్రజలందరి సూచనలు, మేధావులు, రైతుల సలహాలు తీసుకుని సామాన్యుల సంక్షేమ ధ్యేయంగా భూభారతిని తీసుకొచ్చామని లక్ష్మారెడ్డి అన్నారు. గత ప్రభుత్వం వీఆర్వో సహా రెవెన్యూ వ్యవస్థను నాశనం చేసి బీఆర్ఎస్ భూకబ్జాదారులకు అనుకూలంగా మార్చుకున్నారని కిచ్చెన్న మండిపడ్డారు. గవర్నర్ ఆమోదించిన కొత్త ఆర్వోఆర్ చట్టం త్వరలోనే అమలులోకి తీసుకొస్తామని కేఎల్ఆర్ అన్నారు.

# గుట్టుగా జేబుల్లో గంజాయి పొట్లాలు విక్రయాలు,..!

**ముగ్గురిని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు...!**

**కేసులు నమోదు రిమాండుకు తరలింపు...!**

**తాండూరు పట్టణంలో ఘటన...!**

**వివరాలు వెల్లడించిన తాండూర్ ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్...!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా తాండూరులో గంజాయి విక్రయాలు వెలుగులోకి వచ్చాయి. జేబుల్లో ఉంచుకుని గుట్టుగా గంజా విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను తాండూరు ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. శనివారం తాండూరు ఎక్సైజ్ సీఐ బాలగంగాదర్ కేసు వివరాలను ఓ ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారంతో సీఐ బాలగంగాదర్, బృందం తాండూరు పట్టణం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం అందింది. రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రాంతంలో అనుమానాదస్పంగా కనిపించిన యుగేందర్, కార్తీక్, ఎండీ సమీర్‌లను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద జేబుల్లో సుమారు 100 గ్రాముల గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. వారిని ఎక్సైజ్ పోలీస్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని రిమాండుకు తరలించినట్లు సీఐ బాలగంగాదర్ తెలిపారు.



మరోవైపు గంజాయి సేవిస్తున్న వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గంజాయి సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. తమ పిల్లలను గంజాయి మత్తుకు బానిసలు కాకుండా దృష్టి సారించాలని సూచించారు. ఈ సోదాలలో ఎక్సైజ్ ఎస్ఐలు రవికుమార్, నిజాముద్దీన్, సిబ్బంది భీమయ్య, రవి కిషోర్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ష్యూరిటీ పత్రాలతో ప్రణయ్ మర్డర్ కేసు నిందితుడికి బెయిల్ ప్రయత్నం: ముగ్గురు అరెస్ట్

**2018లో జరిగిన సెన్సేషన్ కేసు మళ్లీ చర్చలో**

**పాములపహాడ్ పంచాయతీ స్టాంపులతో నకిలీ పత్రాలు**

**వివరాలు వెల్లడించిన డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు**

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: ప్రణయ్ మర్డర్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న బిహార్ రాష్ట్రానికి చెందిన సుభాష్ శర్మకు నకిలీ ష్యూరిటీ పత్రాలు సమర్పించిన ముగ్గురు నిందితులను మిర్యాలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వివరాలను డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.2018లో జరిగిన ప్రణయ్ హత్య కేసులో సుభాష్ శర్మ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. గతంలో సుభాష్ శర్మకు కోర్టు రెండు సార్లు బెయిల్ మంజూరు చేసినప్పటికీ, పోలీసుల అభ్యర్థనపై ఆ బెయిలులు రద్దు అయ్యాయి. 2024 నవంబరులో సుభాష్ శర్మ హైకోర్టు ద్వారా బెయిల్ పొందేందుకు ప్రయత్నించగా, కోర్టు ష్యూరిటీ పత్రాలు సమర్పించమని ఆదేశించింది.సుభాష్ శర్మకు ష్యూరిటీ పత్రాలు సమకూర్చేందుకు కేతేపల్లి మండలం కొత్తపేటకు చెందిన వంగాల సైదులు అలియాస్ గణేష్, మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన చింతచెర్ల దేవయ్య, ముక్కామాల మల్లేష్ కలిసి సూర్యాపేటలో ఖాళీ ష్యూరిటీ ఫారాలు కొనుగోలు చేశారు. పాములపాడు గ్రామ పంచాయతీ స్టాంపులను నకిలీగా తయారు చేసి ష్యూరిటీ పత్రాలు రూపొందించారు.ఈ పత్రాలను నల్లగొండ ఎస్సీ, ఎస్టీ కోర్టులో సమర్పించగా, పోలీసుల వెరిఫికేషన్ సమయంలో అవి నకిలీ పత్రాలుగా గుర్తించారు. ఈ విషయంలో పాములపాడు గ్రామ



కార్యదర్శి ఫిర్యాదు ఆధారంగా వేములపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నకిలీ ష్యూరిటీ పత్రాలు సమర్పించిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ప్రధాన నిందితుడు వంగాల సైదులు అలియాస్ గణేష్, గతంలో 21 దొంగతనాల కేసుల్లో నిందితుడిగా జైలుకు వెళ్లాడు. నిందితులు నారాయణపురం, చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో కూడా సంబంధం కలిగి ఉన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, నకిలీ పత్రాలు తయారు చేసే చర్యలు తీవ్ర నేరాలు కిందకు వస్తాయని, ఇలాంటి చర్యలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమావేశంలో రూరల్ సీఐ కె. వీరబాబు, వేములపల్లి ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శభాష్ పోలీస్.. కానిస్టేబుల్ ఉదార స్వభావానికి ప్రజలు ప్రశంసలు....

**ప్రజలకు పోలీసుల సేవలు మరింత చేరువ కావాలి...**

**బాలానగర్ సిఐ నరసింహారాజు...**




**బాలానగర్, జనవరి 11 (క్రైమ్ మిర్రర్) :** తమది కరుడు గుండెలే కావు.. ఆపద వస్తే ఆదుకునే మంచి మనసు అని బాలానగర్ పోలీసు కానిస్టేబుల్ ఒకరు నిరూపించారు. బాలానగర్ పేట్రోల్ వాహనం లో విధులలో ఉన్న కానిస్టేబుల్ కె. రవీందర్ ఉదార స్వభావానికి స్థానిక ప్రజలు శబాష్ అన్నారు. శనివారం ఉదయం విధులు నిర్వహిస్తుండగా డైల్ 100 కాల్ రాగ వెంటనే అక్కడికి చేరుకొని చూడగా ఓ బిక్షాటన చేసే వృద్ధుడు అపస్మారక స్థితిలోపడి ఉన్నాడు. సమయస్ఫూర్తితో వ్యవహరించి కానిస్టేబుల్ కె. రవీందర్ వెంటనే బాటిల్ నీళ్లతో అపస్మారక స్థితిలో ఉన్న ఆ వృద్ధుని మొహం పై చెల్లి తట్టి లేపి ఆహారం అందించాడు. ఇది గుర్తించిన స్థానిక ప్రజలు ఆయన చేసిన సేవ చూసి ఆ వృద్ధుని పాలిట దేవుడిలా వచ్చావని ప్రశంసల జల్లు కురిపించారు. సమాచారం తెలుసుకున్న బాలానగర్ సీఐ నర్సింహా రాజు, ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా తోకలిసి కానిస్టేబుల్ రవీందర్, హెచ్.జి వీర స్వామిని షాల్వాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావాలన్నారు. పోలీసులు అందించే సేవలను ప్రజలకు విధిగా తెలియచేయాలన్నారు.

## రమ్య గ్రౌండ్ లో పాడైపోయిన నడక దారిని పునర్నిర్మానం చేపడతా...

**కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు...**

**కూకట్ పల్లి, జనవరి 11 (క్రైమ్ మిర్రర్) :** రమ్య గ్రౌండ్ లో పాడైపోయిన నడకదారిని, వాకర్స్ కు ఏలాంటి ఇబ్బంది కలగకుండా తన సొంత నిధులతో పునర్నిర్మాణం చేపడతానని కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు అన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ పరిధిలో ఉన్న మూడో ఫేసు రమ్య గ్రౌండ్లో వాకింగ్ ట్రాక్ వేసి సుమారుగా 15 సంవత్సరములు దాటిపోయిందని, వాకింగ్ ట్రాకు పాడైపోయి వాకింగ్ చేయటానికి వీలు లేకుండా మట్టి పెరుగుపోయి ఉన్నందున ఆ వాకింగ్ ట్రాక్ ను పునర్ నిర్మించి ఉపయోగకరంగా చేయండి అని కాలనీ వాసులు కార్పొరేటర్ వద్దకు వెళ్లి వివరించారు. కార్పొరేటర్ వెంటనే స్పందించి వాకింగ్ ట్రాక్ ని పరిశీలించి వారు తమ సొంత ఖర్చులతో నిర్మాణ పనులను ప్రారంభించారు. కాలనీ వాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కట్టా నరసింగరావు, కాముని నర్సింహారెడ్డి, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, జాలారి శివ, నారాయణ రావు, రవీందర్ రెడ్డి, కొండారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.





## వడ్డె ఓబన్న త్యాగాలు స్ఫూర్తి దాయకం..!

**ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలి...!**

**మాజీ ఆర్కతల సర్పంచ్ వడ్డె రాములు...!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** సాయుధ పోరాట యోధుడు వడ్డె ఓబన్న చేసిన త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమని మాజీ ఆర్కతల సర్పంచ్ వడ్డె రాములు అన్నారు శనివారం వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా ఆయన మాట్లాడారు. సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వడ్డె ఓబన్న బ్రిటీష్ కాలంలో పాలేగాళ్ల అణచివేత ఉద్యమంలో ఉద్యమం చేపట్టారని తెలిపారు.ఉయ్యాల వాడ నర్సింహారెడ్డి చేసిన సాయుధ పోరులో సైనాధ్యాక్షుడుగా ఓబన్న పోషించిన వీరోచిత పోరాటాన్ని చరిత్ర ఎప్పటికీ మరువదన్నారు. బోయలు, చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని సమర్థవంతంగా నడిపించి దట్టమైన నల్లమల్ల అడవుల్లో సైతం బ్రీటీష్ సైన్యాన్ని ఊచకోతతో ఉరుకులు పెట్టించారని గుర్తుచేశారు.వడ్డెర జాతి మాత్రమే కాదు సభ్య సమాజం వడ్డె ఓబన్న జయంతిని జరుపుకోవాలని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వం జనవరి 11న జయంతిని అధికారంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని తెలిపారు.

## బీజేపీ పార్టీకి షాక్ ఇచ్చిన సిగిరిపురం బీజేపీ నాయకులు

**బీజేపీ పార్టీని వీడి కె ఎల్ ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు**

**పార్టీ కండువాని కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కె ఎల్ ఆర్**

**మహానగరం అభివృద్ధికి అన్నిపార్టీలు కలిసిరావాలలి ౹లక్ష్మారెడ్డి.**





**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్ ):** మహేశ్వరం నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామం నుంచి బీజేపీ నాయకులు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు.వీరందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి కేఎల్ఆర్ ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ లో చేరిన సీనియర్ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు.నాల్గోవ పట్టణంగా అభివృద్ధి చెందుతున్న మహేశ్వరం నియోజకవర్గంలో అన్ని పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేలా ప్రపంచ స్థాయి అగ్రశేణి విద్యాసంస్థలను తెస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఫోర్త్ సిటీ సహా నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తున్నారని కిచ్చెన్నగారు తెలిపారు.ఇల్లు,రేషన్ కార్డులను అర్హులకు అందేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని లక్ష్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహాగౌడ్,రఘుపతి జి.శ్రీను, కొమరయ్య సహా కొత్తగా పార్టీలో చేరిన చిట్టె మల్లేష్, వెంకటేష్,బాలరాజు, శ్రీను, రాఘవేందర్, గణేష్,మహేందర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ బెల్లం వాహనం పట్టివేత

**24 క్వింటాళ్ల బెల్లం స్వాధీనం**




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** అక్రమంగా తరలిస్తున్న బెల్లం వాహనాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున కల్వకుర్తి పెట్రోలింగ్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కల్వకుర్తి పరిధిలోని జెపి నగర్ వద్ద అశోక్ లేలాండ్ వాహనంలో 24 క్వింటాళ్ల బెల్లం, 40 కేజీల ఆలం తరలిస్తుండగా డ్రైవర్ మహమ్మద్ సోహెల్, జహీరాబాద్ కు చెందిన వ్యక్తి నేనావత్ మహేష్, ఉప్పునూతల మండల సంబంధించిన వ్యాపారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.




# ఇలపై హరివిల్లు

## ముగ్గులు భారతీయ మహిళల హస్తకళా నైపుణ్యం

## విదేశీ స్త్రీలంతా ఆశ్చర్యంగా చూస్తారు

### జిల్లా ఎస్పీరావుల గిరిధర్



**వనపర్తి (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఇలపై హరివిల్లు వెలిసింది. మహిళామణుల మునివేళ్లనుంచి జాలువారిన తీరొక్క చుక్క.. అందమైన రంగవల్లిగా రూపుదిద్దుకొని చూడముచ్చటగా మంత్రముగ్ధుల్ని చేసింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా.. సామాజిక అంశాల ఇతివృత్తాలను మేళవిస్తూ మహిళలు వేసిన చుక్కల ముగ్గులు ఆకట్టుకున్నాయి. ముగ్గులు భారతీయ మహిళల హస్తకళా నైపుణ్యానికి ప్రతిబింబాలని జిల్లా ఎస్పీ అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జనమైత్రి క్రీడలలో భాగంగా జిల్లాలో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీనివనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయం క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. భారతీయుల సంస్కృతి సాంప్రదాయంలో ముగ్గులది ప్రధానమైన పాత్ర అని ఆయన వివరించారు.ఎలాంటి సాధనాలు ఉపయోగించకుండా మన మహిళలు మునివేళ్లతో వేసే ముగ్గులను ప్రపంచంలోని స్త్రీలంతా ఆశ్చర్యంగా చూస్తారని ఎస్పీ వివరించారు.అనాదిగా వస్తున్న ఈ కళలను ప్రోత్సహిస్తూ కాపాడుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఎస్పీ సతీమణి అపర్ణ కుటుంబ సభ్యులతోపాటు పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఇతర ప్రాంతాలవారు ఉత్సాహంగా పాల్గొన్నారు.విజేతలకు ఎస్పీ రావుల గిరిధర్ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పి సతీమణి శ్రీమతి, అపర్ణ , డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, మహిళ ఎస్సైలు, మహిళ, కానిస్టేబుల్, మరియు కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మునుగోడు మండల శాఖ ఆధ్వర్యములో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వారోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు..మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల, బోడంగిపర్తి బాలుర పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు..ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,గేరే నర్సింహ,పాఠశాల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## పూలతో ప్రేమగా...!

### తన ఇంటి గృహ ప్రవేశానికి విచ్చేసిన మంత్రి పొంగులేటికి స్వాగతం పలికిన అభిమాని గాలిబ్ పాషా



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ఖమ్మం : తన ఇంటి గృహ ప్రవేశానికి విచ్చేసిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామంలో పొంగులేటి అభిమాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలిబ్ పాషా పూలతో ప్రేమగా స్వాగతం పలికాడు. కారు దిగింది మొదలు తన ఇంటి లోనికి వచ్చేంత వరకు బంతి, ఛామంతి పూలపాన్పుతో స్వాగతం పలికాడు. అనంతరం వారి పిల్లలను దగ్గరకు తీసుకుని పొంగులేటి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. వారి ఆతిథ్యాన్ని స్వీకరించవచ్చు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఏటా బాలానగర్ లో ముగ్గుల పోటీలు

### మురిపించే ముత్యాల ముగ్గులు వేసి బహుమతులు గెలుచుకోండి

**బాలానగర్, జనవరి 11 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం స్టాండింగ్ కమిటీ సభ్యులు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు సాయంత్రం 4:00 గంటల నుండి బాలానగర్ దుర్గామాత గుడి ఎదురు రోడ్డు నుండి గడ్డి చేను వరకు భారీ ఏర్పాట్లతో ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించబడుతుందని, కావున ఆసక్తి ఉన్న మహిళలు తమ పేరును ముందుగానే నమోదు చేసుకుని ముగ్గుల పోటీలో పాల్గొని



మీ సృజనాత్మకతను ప్రదర్శించి బహుమతులు సొంతం చేసుకోవాలని కోరారు. వివరాలకు బాలానగర్ కార్పొరేటర్ కార్యాలయం లేదా ఈ 7386585979 నెంబర్ కు ఫోన్ చేసి మీ యొక్క పేరును ముందుగానే నమోదు చేసుకోగలరని సూచించారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా 2025 యువశక్తి కి నివాళి

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** జాతిని జాగృతం చేస్తూ యువతకు స్ఫూర్తి గా స్వామి వివేకానంద ఉన్నారని,భారత దేశం అన్ని రంగాలలో ముందుకు వెళుతుంది అంటే దానికి కారణం యువత కానీ నేటి యువత సామాజిక మాధ్యమలకు, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి నిర్వీర్యం అవుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు స్కిల్ డెవలప్మెంట్ మరియు చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పేందుకు ఎటువంటి షరతులు లేకుండా రుణాలు ఇచ్చినట్లయితే అద్భుతాలు సృష్టించవచ్చు. మేక్ ఇన్ ఇండియా



ద్వారా మరిన్ని ఉద్యోగ అవకాశాలు యువతకు అందించాలని కోరారు ఈ సందర్భంగా స్వామి వివేకానంద జయంతి ( నేషనల్ యూత్ డే) శుభాకాంక్షలు తెలియచేశారు.కోడిరెక్క ఉమా శంకర్ యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షులు.

## మాస్టర్ మైండ్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్యపురిలో ఉన్న మాస్టర్ మైండ్ పాఠశాలలో డైరెక్టర్, ప్రిన్సిపాల్ లావణ్య చౌదరి ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు తెలిసే విధంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషధారణలు వేసి ఆటపాటలతో అందరినీ అలరించారు. పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ లావణ్య చౌదరి మాట్లాడుతూ మాస్టర్ మైండ్ స్కూల్లో చదువుతోపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తద్వారా పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలు తెలియజేస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మా మాస్టర్ మైండ్ స్కూల్లో పిల్లలకు ఆట పాటలు, భోగిమంటలు, పిల్లల తల్లిదండ్రుల చేత ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు కూడా ఇచ్చామని తెలిపారు. మా కార్యక్రమాలకు సహకరిస్తున్న మాస్టర్ మైండ్ స్కూల్ చైర్మన్ రాజు సంగ్వి, సహకరించిన ఉపాధ్యాయ బృందానికి బాలబాలికలకు వారి తల్లిదండ్రులకు మాస్టర్ మైండ్ స్కూల్ తరఫున సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్ పాఠశాల టీచర్స్, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లార్డ్స్ హై స్కూల్ ఉత్తరాయణ ఉత్సవ్ - సంక్రాంతి సంబరాలు

లార్డ్స్ హై స్కూల్ లో శనివారము ఘనంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం కార్యక్రమం పొంగల్ శుభస్య తో సంస్థ చైర్మన్ సిద్ధాల బీరప్ప, డైరెక్టర్ శ్రీలత పొంగలి కుండ సంప్రదాయంగా పొంగించారు. సంక్రాంతి పండుగ రైతుల పండుగని అందుకే కొత్త బియం చేరుకుతో పొంగలి చక్రపొంగలి చేసుకోడం ఆనవాయితీ అని చైర్మన్ సిద్ధాల బీరప్ప తెలిపారు. ముగ్గుల పోటీలను సంస్థ డైరెక్టర్ సిద్ధాల శ్రీలత జండా ఉప్పి ప్రారంభించి మన జీవితం కూడా రంగులతో చాలా అందముగా మలుచుకోవాలని తెలిపారు. రైతుల కుటుంబంలో పంట చేతికి అందిన వెంటనే ఆనందంతో చేసుకొనే మొదటిపండుగా అని అందుకే ఇంటిముందు రంగులతో అందంగా ముగ్గులు వేసి అలంకరించుకొంటారు. పంతుంగుల తయారీ పోటీలను స్కూల్ ప్రిన్సిపాల్ మరియన్ ప్రారంభించారు.





## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసిన నాంపల్లి మండల చేనేత కార్మికులు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన త్రిఫ్ట ఫండ్ ను చేనేత కార్మికులకు ఒక వరంలాగా ఉన్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి చేనేత కార్మికులకు చేనేత భీమా, త్రిఫ్ట ఫండ్ ను ఏర్పాటు చేయటం వలన చేనేత కార్మికుల జీవనంలో మార్పులు తీసుకురావడం జరిగింది. అందుకు కృతజ్ఞత భావంతో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికులు శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మరియు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు సంగెపు గణేష్, పిల్లలమర్రి రంగయ్య , గుర్రం బిక్షమయ్య, గుర్రం శ్రీరాములు, గుర్రం భరతయ్య గుర్రం గణేష్, గుర్రం వెంకటేశ్వర్లు, రుద్ర వెంకటేశ్వర్లు, సంగెపు లక్ష్మణ్, తిరందాస్ వెంకటేష్, సంగెపు మల్లేష్, పిల్లల మర్రి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కొండకల్ తాండ గిరిజన రైతుల నిరాహార దీక్ష

### భూముల కబ్జా అక్రమాలపై పోరాటం.

### గిరిజనుల భూముల కబ్జా సిగ్గుచేటు.

సంగారెడ్డి జిల్లా కలెక్టర్, స్థానిక తహసీల్దార్ కనుసన్నల్లోనే భూ కుంభకోణం.

గిరిజనులు గత ఏడు తరాలుగా పంటలు పండించి జీవనం కొనసాగిస్తున్నారు.

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మండలం కొండకల్, వెలిమెల శివారులోని లంబాడ గిరిజన ప్రజలు తమ 80 ఎకరాల బిలాదాకాల భూముల ఆక్రమణలపై రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. శనివారం రిలే నిరాహార దీక్ష




చేపట్టిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. అపర్ణ, గ్రీన్‌మార్క్? రియల్ ఎస్టేట్ కంపెనీలు తమకు సంబంధించిన 80 ఎకరాల బిలాదాకాల సర్వే నెంబర్ 633 నుంచి 644 వరకు భూములను అన్యాయంగా ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ ఆక్రమణలపై ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. తమకు న్యాయం జరిగే వరకు న్యాయ పోరాటం కొనసాగుతందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక లంబాడ గిరిజన నాయకులు, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు రాజు, సీపీఐ నాయకులు, భూ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామ మందిరానికి తొలి వార్షికోత్సవం

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** అయోధ్యలో కొత్త నిర్మించిన రామ మందిరంలో రామ్‌లల్లాను ప్రతిష్టాపన చేసి ఏడాది కావొస్తోంది. ఈ నేపథ్యంలో తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు గ్రీటింగ్స్ తెలిపారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేస్తూ.. భారతీయ సంస్కృతి, ఆధ్మాత్మికతకు గొప్ప వారసత్వంగా ఈ ఆలయం నిలుస్తుందని ఆయన అన్నారు. ఎన్నో శతాబ్ధాల త్యాగాలు, పోరాటాల ద్వారా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. నూతన భారత్‌ను నిర్మించే అంశంలో ఈ దివ్య, భవ్య అయోధ్య రామాలయం దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు.



# టీటీడీ పాలకమండలి బాధ్యత వహించి పదవులకు రాజీనామా

## మాజీ ఎంపీ మార్గాని భరత్

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకెన్ల జారీ కేంద్రం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు టీటీడీ పాలకమండలి బాధ్యత వహించి పదవులకు రాజీనామా చేయాలని వైసీపీ నాయకుడు, మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు. శనివారం రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యంతోనే ఆరుగురు ప్రాణాలు కోల్పోయ్యారని , భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. టీటీడీ చైర్మన్, ఈవోల మధ్య సమన్వయ లోపం ఉందని స్పష్టంగా తెలుస్తుందని విమర్శించారు. చంద్రబాబు ప్రచార పిచ్చి వల్ల రాజమండ్రి పుష్కరాల్లో 29 మంది ప్రాణాలు కోల్పోయ్యారని పేర్కొన్నారు. వైఎస్ జగ్ హయాంలో ఏనాడు, ఎక్కడా కూడా ఇటువంటి సంఘటనలు జరుగలేదని స్పష్టం చేశారు. క్షమాపణ చెబితే ప్రాణాలు తిరిగి వస్తాయా అని టీటీడీ చైర్మన్ వ్యాఖ్యానించడం దారుణమని అన్నారు. తిరుపతి ఒక బ్లాక్ డేగా మిగిలిపోతుందని అన్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈ ఘటనను సుమోటోగా తీసుకుని పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. ఈ మొత్తం ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు.

# ఏపీలో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి

## ట్వీటర్ ద్వారా వెల్లడించిన ఏపీ సీఎం చంద్రబాబునాయుడు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** బీసీల ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ట్విటర్ వేదికగా వెల్లడించారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని, కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహ రెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని సీఎం పేర్కొన్నారు. ఆనాటి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించామని ఆయన తెలిపారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి మంత్రి లోకేష్ నివాళి అర్పించారు. వడ్డే ఓబన్నకు ఆదర్శంగా మెరుగైన సమాజం నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కత్తిపూడి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి... మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీలోని కాకినాడ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. జిల్లాలోని కత్తిపూడి జాతీయ రహదారిపై శనివారం ఉదయం ఆగిఉన్న లారీని వెనుక నుంచి వచ్చిన కారు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో కారులో ఉన్న ఇద్దరు మహిళలు అక్కడికక్కడే చనిపోగా ఒకరు చికిత్స పొందుతూ మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను పోలీసులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. వీరి పరిస్థితి విషమంగా ఉందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. భీమవరం నుంచి అన్నవరం దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# సుదర్శన చక్రత్తాళ్వార్‌ను పవిత్ర పుష్కరిణిలో చక్రస్నానం

**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** వైకుంఠ ద్వాదశి సందర్భంగా తిరుమలలో ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్తర ద్వారా దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. పదిరోజుల పాటు నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా శనివారం పుష్కరిణి తీర్థ ముక్కోటిలో చక్రస్నానం నిర్వహించారు. అనేక వేల తీర్థాలలో, స్వామి పుష్కరిణి అత్యంత పవిత్రమైనదని అర్చకులు తెలిపారు. శనివారం వేకువజామున సుదర్శన చక్రత్తాళ్వార్‌ను పవిత్ర పుష్కరిణి వద్దకు చిన జీయర్ స్వామి సన్నిధిలో వేద మంత్రాలతో తీసుకువచ్చి చక్రస్నానం నిర్వహించారు. అనంతరం చక్రత్తాళ్వార్ తిరిగి ఆలయానికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్యామలరావు, బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, డీఈవో లోకనాథం, పేష్కార్ శ్రీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నిన్న స్వామివారిని 60,094 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 14,906 మంది తలనీలాలు సమర్పించుకున్నారని ఆలయ అధికారులు వివరించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 2.45 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని సాయి రాఘవేంద్ర కన్‌స్ట్రక్షన్స్ చీఫ్ ఎం జనార్దన్ అనే భక్తుడు శ్రీ వెంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్ట్‌కు రూ. 10 లక్షలను విరాళంగా అందించారు. శనివారం తిరుమలలోని క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు విరాళం చెక్కును అందజేశారు.

# గుల్మార్గ్‌ను కప్పేసిన మంచు

## ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్న పర్యాటకులు

**శ్రీనగర్, (క్రైమ్ మిర్రర్):** శీతాకాలం కావడంతో హిమాలయాలకు అనుకుని ఉన్న జమ్ముకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాల్లో జోరుగా మంచు కురుస్తున్నది. దాంతో ఆయా రాష్ట్రాల్లోని పలు పర్యాటక ప్రాంతాలను మంచు దుప్పటి కప్పేసింది. దాంతో పర్యాటకులు ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. ఒకవైపు ఎండ, మరో వైపు మంచుతో కూడిన మిక్స్‌డ్ ఎన్విరాన్ మెంట్‌ను టూరిస్టులు ఆస్వాదిస్తున్నారు. జమ్ముకశ్మీర్‌లోని గుల్మార్గ్‌లో మంచు కురుస్తున్న దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

# ప్రతి ఒక్కరూ గ్రామాల్లో పండగ జరుపుకోవాలి

## మానవసంబంధాల పునరుద్ధరణకు పండగలే శరణ్యం

## ప్రజలకు చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** తెలుగు ప్రజలందరికీ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరిలో సంక్రాంతి కొత్త వెలుగులు, ఆనందం నింపాలని ఆకాంక్షించారు. పండగ సమయంలో ఊరెల్లి అందరితో సంతోషంగా గడపాలని.. అందుకే తాను ప్రతి సంక్రాంతికి ఊరికి వెళ్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. 'పండగ సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఊరు వెళ్లి నలుగురితో కలవటం అలవాటు చేసుకోవాలి. అందుకే నేను ప్రతి సంక్రాంతికి మా ఊరికి వెళ్తాను. ఊరు వెళ్లే సంప్రదాయానికి భువనేశ్వరే కారణం. పాతికేళ్ల క్రితం ఆమె పట్టుబట్టి మొదలుపెట్టిన ఈ సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటిస్తున్నాం. మానవ సంబంధాలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో ఒకచోట అంతా కలవటం, మాట్లాడుకోవడం ఎంతో అవసరం. మనం ఆనందంగా పండగ చేసుకునేటప్పుడు ఊరిలో పేదవారు కూడా ఆనందంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉంది. వారికి చేయూతనిచ్చి నిలబెట్టాల్సిన బాధ్యత మిగిలినవారిపై ఉంది. ఈ విధానం ప్రోత్సహించడానికే పీ4 కాన్సెప్ట్ పేపర్‌ను ఆదివారం విడుదల చేస్తున్నాం. దీనిపై అన్ని స్థాయిల్లో చర్చ జరిగాక అమల్లోకి తెస్తాం' అని చంద్రబాబు తెలిపారు.

సమాజంలో పై స్థాయిలో ఉన్నవారు దీనిని పాటిస్తే, మిగిలిన వారికి అది ప్రేరణగా ఉంటుందని అన్నారు. తాను మా ఊరు వెళ్లే సంప్రదాయానికి తన భార్య భువనేశ్వరినే కారణమని గుర్తుచేశారు. పాతికేళ్ల క్రితం ఆమె పట్టుబట్టి మొదలు పెట్టిన ఈ సంప్రదాయాన్ని క్రమనీ తప్పకుండా పాటిస్తున్నామని చెప్పారు. మానవ సంబంధాలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో ఒకచోట అంతా కలవటం, మాట్లాడుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. మనం ఆనందంగా పండుగ చేసుకునేటప్పుడు.. ఆ ఊరిలో పేదవారు కూడా ఆనందంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. పేదవాడికి చేయూతనిచ్చి నిలబెట్టాల్సిన బాధ్యత మిగిలినవారిపై ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ విధానం ప్రోత్సహించటానికే పీ4 కాన్సెప్ట్ పేపర్‌ను ఆదివారం విడుదల చేస్తామని అన్నారు. దీనిపై అన్నిస్థాయిల్లో చర్చ జరిగాక అమల్లోకి తెస్తామన్నారు. పీ4 విధానం బాగా చేసిన వారికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తామని తెలిపారు. ఎప్పుడూ లేని విధంగా ఈసారి సంక్రాంతి రద్దీ ఎక్కువగా ఉందని అన్నారు. సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివస్తున్నారని చెప్పారు. రద్దీ నియంత్రించటానికి కలెక్టర్లతో మాట్లాడతానని అన్నారు. ముఖ్య నగరాలకు చేరుకున్న వారిని వారి స్వగ్రామాలకు చేరుకునేందుకు కళాశాలలు, పాఠశాలల బస్సులు ఏర్పాటు చేసే సూచనను పరిశీలిస్తామని తెలిపారు. గత సంక్రాతితో పోల్చితే చాలా వరకూ రహదారులను మెరుగుపరిచామన్నారు. వచ్చే నెలాఖరుకు మిగిలిన రహదారులు బాగుచేస్తామని చెప్పారు. ప్రజల మధ్య సత్సంబంధాలు పెంచేందుకు పండుగలు ఓ వారధిగా ఉంటాయని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ పరంగానూ హ్యాపీ సనీడే లాంటి కార్యక్రమాలు ఈ సారి గ్రామస్థాయిల్లోనూ ప్రోత్సహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# పదిలక్షలు వెచ్చించి పుస్తకాలు కొనుగోలు

## పుస్తక ప్రదర్శనలో పలురకాల పుస్తకాలు సేకరించిన పవన్



**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం సందర్శించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ దాదాపు పదిలక్షల విలువ చేసే పుస్తకాలు కొనుగోలు చేశారు. అందులో తెలుగులోకి అనువదించిన ఖురాన్ కూడా ఉండడం విశేషం. ఈ నెల 2వ తేదీన బుక్ ఫెస్టివల్ ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ఈ పుస్తక మహోత్సవం 12తో ముగియనుంది. పుస్తక మహోత్సవం ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుంది. మూడున్నర దశాబ్దాలుగా విజయవాడలో ఏటా పుస్తక మహోత్సవం నిర్వహిస్తోన్నారు. అయితే.. ఈ రోజు ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుస్తక మహోత్సవాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. తన కోసం ప్రత్యేకంగా ఉదయం పూట రెండు గంటలు స్టాల్స్ ఓపెన్ చేయాలని పవన్ విజ్ఞప్తి చేయడంతో నిర్వాహకులు అంగీకరించారు. కళ్యాణి పబ్లికేషన్స్, తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ సహా మరికొన్ని స్టాళ్లను పవన్ సందర్శించారు.. అనంతరం.. 6, 9 తరగతులు పుస్తకాలు, డిక్షనరీ, ఎకనామిక్స్, ÷నాన్స్ పుస్తకాలతో పాటుగా తెలుగులో అనువదించిన ఖురాన్ గ్రంథంతో పాటు చాలా పుస్తకాలను కొనుగోలు చేశారు. రూ.10 లక్షలు విలువ చేసే పుస్తకాలను ఆయన కొనుగోలు చేయడం విశేషం. పవన్ కళ్యాణ్ తన సొంత నియోజకవర్గమైన పిఠాపురంలో యువత కోసం ఓ మంచి లైబ్రరీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అందు కోసమే ఇన్ని డబ్బులు వెచ్చించి మరీ భారీగా పుస్తకాలు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. తనకు జీవితంలో నిలబడే ధైర్యాన్నిచ్చింది పుస్తకాలే అని ఈ పుస్తకమహోత్సవాన్ని ప్రారంభించిన సందర్భంగా పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించిన విషయం విదితమే.. తన తల్లిదండ్రుల వల్ల పుస్తక పఠనం అలవాటైందని, రూ.కోటి ఇవ్వడానికి ఆలోచించను గానీ పుస్తకం ఇచ్చేందుకు ఆలోచిస్తానని చెప్పుకొచ్చారు. పుస్తకం ఇవ్వాలంటే తన సంపద ఇచ్చినంత మదనపడతానని.. కొందరు పుస్తకాలు అడిగితే కొనిస్తా గానీ తన వద్ద ఉన్న పుస్తకాలు ఇవ్వనని చెప్పారు. పుస్తక పఠనం లేకపోతే జీవితంలో ఏమయ్యేవాడినో అనిపిస్తుందని, తాను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో లేదని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించిన విషయం విదితమే..

# ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత వైకాపాకు లేదన్న మంత్రి

**ఏలూరు, (క్రైమ్ మిర్రర్):** పోలవరం ప్రాజెక్ట్‌ను రాజీవ్ ప్రతాప్ రూఢ నేతృత్వంలోని 30 మంది పార్లమెంటరీ కమిటీ సభ్యుల బందం శనివారం సందర్శించింది. వారితో పాటు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ ఈ నెలలో డయాఫ్రమ్ వాల్ కాంక్రీట్ పనులు మొదలుపెడతామని.. 2027 సెప్టెంబర్ కల్లా ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పోలవరంను 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 18 నెలలు కష్టపడి డయాఫ్రమ్ వాల్‌ను నిర్మిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మండిపడ్డారు. 2017లో పోలవరం నిర్వాసితులకు చంద్రబాబు రూ.800 కోట్ల పరిహారాన్ని అందించారని.. ఇప్పుడు మరో రూ.800 కోట్లకు పైగా నిధులను అందించారని చెప్పారు. . రాజీవ్ ప్రతాప్ రూఢీ నేతృత్వంలోని 30 మంది పార్లమెంటరీ కమిటీ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వాగతం పలికారు. గత టీడీపీ ప్రభుత్వంలో 72 శాతం ప్రాజెక్ట్ పనులు పూర్తి చేశాం.

# మైనర్‌పై 60 మందికి పైగా లైంగిక వేధింపులు

**తిరువనంతపురం, (క్రైమ్ మిర్రర్):** కేరళ రాష్ట్రంలో దారుణం జరిగింది. మైనర్ అయిన ఓ క్రీడాకారిణిపై ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 60 మంది లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. గడిచిన ఐదేళ్లల్లో తనపై 60 మందికి పైగా లైంగిక వేధింపులకు పాల్పడ్డారని 18 ఏళ్ల ఆ క్రీడాకారిణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాను మైనర్‌గా ఉన్నప్పుడే ఇదంతా జరిగిందని తన ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. లైంగిక వేధింపులకు సంబంధించి మహిళ సమాఖ్య నిర్వహించిన కౌన్సిలింగ్ సెషన్‌లో క్రీడాకారిణి తనకు జరిగిన దారుణాల గురించి వివరించింది. 13 ఏళ్ల ప్రాయంలోనే తనపై అత్యాచారం జరిగిందని యువతి తన ఫిర్యాదులో పేర్కొంది. తన పొరుగింట్లో ఉన్న ఓ వ్యక్తి తనను కొండల ప్రాంతానికి తీసుకెళ్లి ముగ్గురు స్నేహితులతో కలిసి అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపింది. ఆ తర్వాత కోచ్‌లు, క్లాస్?మేట్స్, అథ్లెట్స్?ఎక్కువగా లైంగికంగా వేధించారని వెల్లడించింది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోలీసులు 62 మందిని అనుమానితులుగా గుర్తించారు. వారిలో 40 మందిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. వారిలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బాధితురాలిని కౌన్సిలింగ్‌కు పంపించినట్లు పథనంథిట్ట ఎస్పీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తు కోసం ఒక ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

# తెరుకోని ఉత్తరాది రాష్ట్రాలు

## 220కి పైగా విమానాల రాకపోకలకు ఆలస్యం

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ఉత్తరాది రాష్ట్రాలపై పొగమంచు తీవ్రత కొనసాగుతోంది. ఢిల్లీ సహా సమీప రాష్ట్రాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. మంచు దుప్పటి కారణంగా దృశ్యమానత జీరోకు పడిపోయింది. దీంతో రోడ్డు, రైలు, విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. శనివారం ఉదయం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై విజిబిలిటీ జీరోగా నమోదైంది. దీంతో ఢిల్లీకి రాకపోకలు సాగించే దాదాపు 220కిపైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఢిల్లీలో ఇవాళ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఢిల్లీతోపాటు నోయిడా, ఫరీదాబాద్, ఘజియాబాద్, గురుగ్రామ్‌లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్థానిక వాతావరణ కేంద్రం అంచనా వేసింది. మరోవైపు ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, హర్యానా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనూ దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో వారణాసి, లక్నో, ఆగ్రా, పాట్నా, బరేలీ విమానాశ్రయాల్లో విజిబిలిటీ జీరోకు పడిపోయింది. ఈ కారణంగా ఆయా విమానాశ్రయాల్లో విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా కోల్‌కతాలోని శుభాష్ చంద్రబోష్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దాదాపు 19 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.

# నిబంధనలకు పాతర...!

పగలు,రాత్రి తేడా లేకుండా అధికలోడుతో రోడ్డెక్కుతున్న టిప్పర్లు...!

ప్రాణ సంకటంగా ప్రయాణం...ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు..!

చోద్యం చూస్తున్న అధికారులపై విమర్శలు చేస్తున్న ద్విచక్ర వాహనదారులు...!

నిబంధనలు పాటించని టిప్పర్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న వాహనదారులు...!





ఆ మండలంలో పగలూ రాత్రి అనే తేడాలేదు..నిబంధనలు అంతకన్నా పట్టవు..పరిమితికి మించి లోడ్‌తో రోడ్ల పై టిప్పర్లు పరుగులు పెట్టడమే పరమావధిగా..సాగుతోంది.కంకర క్రషర్ నిర్వాహకులు రహదారి నిబంధనను పాటించకుండా ఓవర్ లోడ్ తో కంకర రవాణా చేస్తూ జేబులు నింపుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వాహనదారులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. అధిక లోడుతో వెళ్తూ కనీస జాగ్రత్తలు పాటించకున్న నిర్లక్ష్యంగా వాహనాలు నడిపిస్తున్న వాహనదారులపై అధికారులు ప్రత్యేకంగా పెట్టాలని ద్విచక్ర వాహనదారులు కోరుతున్నారు.ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న క్రషర్ టిప్పర్ల వల్ల రహదారులు ఛిద్రం అవుతున్నాయి.ఓవర్ లోడ్‌తో వెళ్తున్న టిప్పర్లో ఉన్న రాళ్లు కిందపడి వాహనాలను ఇబ్బందుల అవుతున్నా కూడా అధికారులు అడ్డుకోలేకపోతున్నారని ద్విచక్ర వాహనదారులు విమర్శలు చేస్తున్నారు"

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఓవర్ లోడ్‌తో భారీ వాహనాలు రోడ్లపై తిరుగుతుండడంతో ప్రజలకు,ఇతర వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ నుండి శంకర్ పల్లి వెళ్లే మార్గంలో ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని వాహనదారులు,ప్రజలు హడలిపోవాల్సిన పరిస్థితి తలెత్తింది.అలాంటి వాహనాలను అదుపు చేయడంలో సంబంధిత శాఖ అధికారులు విఫలమవుతున్నారు.టిప్పర్లలో కంకర,లారీల్లో మైనింగ్ మట్టి వంటి వాటిని నిబంధనలకు విరుద్ధంగా లారీ బాడీకి పైగా నింపుకొని తరలిస్తుండటంతో ప్రమాదకరంగా మారింది.కంకర వంటి రాళ్లు రోడ్ల పై పడుతుండడంతో వెనక వచ్చే వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని భయాందోళనకు గురవుతున్నారు.అధికలోడు కారణంగా జిల్లాలో ఎదో ఒక చోట తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.అయినా సంబంధిత ఆర్టీఏ అధికారులు మాత్రం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారి ద్విచక్ర వాహనదారులు,ప్రజలు విమర్శలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

**పాడవుతున్న రోడ్లు...!**

వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఆర్కతల సమీపంలోని క్వారీ క్రషర్ నుండి కంకర,మీనేపల్లి కలాన్ మైనింగ్‌ల నుంచి ఎర్రమట్టి ఇతర ప్రాంతాలకు లారీలు,టిప్పర్ల ద్వారా నిత్యం తరలిస్తున్నారు.వాస్తవంగా నింపాల్సిన బరువు కంటే అదనంగా తరలిస్తున్నారు.25 టన్నుల సామర్థ్యం ఉన్న లారీలో 30 నుంచి 40 టన్నుల మేర నింపి తరలిస్తున్నారు.దీంతో రోడ్లు పాడవుతున్నాయి.గత కొని రోజుల క్రితం పులు మామిడి గేట్ సమీపంలో రోడ్డు పై కంకర పడి ఈ రోడ్డు మార్గంలో వేళ్తున్న వ్యక్తులు బైక్ పడి నుంచి కింద పడ్డ సంఘటనలూ ఉన్నాయి.ఈ రోడ్డు మార్గంలో ద్విచక్ర వాహనదారులు వెళ్లాలంటే ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయందోళన చెందుతున్నారు.

**పరిమితికి మించి లోడింగ్...!**

మండలంలోని కంకర క్రషర్ నుంచి టిప్పర్లు పరిమితికి మించి లోడింగ్ తీసుకవెళ్తున్నాయి. స్పీడ్ బ్రేకర్స్, మలుపుల వద్ద బీటీ రోడ్డు కిందకు దిగినప్పుడు,సడన్ బ్రేకులు వేసినప్పుడు కంకర రోడ్డుపై పడుతుంది. వాహనదారులు ఈ కంకరపై వెళ్తుండటంతో ద్విచక్ర వాహనాలు అదుపు తప్పుతున్నాయి. పరిమితికి మించి లోడింగ్ చేయరాదనే నిబంధనలను క్రషర్ కంకర నిర్వాహకులు,టిప్పర్ల యాజమాన్యం పట్టించుకోవడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు.

ట్రాఫిక్ నిబంధనలో పాటించకుంటే చర్యలు తీసుకుంటాం...!

**నవీన్ కుమార్ సీఐ - మోమిన్ పేట్..!**



ట్రాఫిక్ నిబంధనలో పాటించకుండా పరిమితికి నుంచి ఓవర్ లోడ్ తో వెళ్లే వాహనాలకు గుర్తించి ఫైన్లు వేస్తాం.యజమానులకు చెప్పి,రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకుంటాం.అధిక లోడ్ సామర్థ్యానికి పర్మిషన్ లేదు.సామాన్యులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలతో పాటు జరిమానా విధిస్తాం.

## మాతృదేవోభవలో జబర్దస్త్, బిగ్ బాస్ ఫేమ్ ముక్కు అవినాష్ సందడి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఒక్క క్షణం మనది కాదనుకుంటే అనాథకు కొత్త జీవితం అందించవచ్చు అనే ఆలోచనతో మాతృదేవోభవ అనాథ ఆశ్రమం సెలెబ్రేటితో పునర్జన్మ ఛాలెంజ్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సెలెబ్రేటీ పునర్జన్మ ఛాలెంజ్ లో భాగంగా జబర్దస్త్ కామెడీ షో ద్వారా మన ముందుకు వచ్చి అలరించి, నవ్వించి, కవ్వించి, ప్రతినిత్యం అంచలంచెలుగా ఎదుగుతూ ఎన్నో సినిమాల్లో నటించి అభిమానుల ఆదరణ పొందినటువంటి జబర్దస్త్ కమెడియన్ ముక్కు అవినాష్ మాతృదేవోభవ అనాథ ఆశ్రమానికి రావడం జరిగింది.సెలెబ్రటి పునర్జన్మ ఛాలెంజ్ లో భాగంగా సికింద్రాబాద్ మెట్టుగూడ ప్రాంతంలో మతిస్థిమితం కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న అనాథకి ముక్కు అవినాష్ దాదాపు 4 సం.ల నుండి పెరిగి ఉన్న జుట్టును కత్తిరించి, స్నానం చేయించి, కొత్త బట్టలు వేసి అతనికి పునర్జన్మ ను ప్రసాదించడం జరిగింది. అలాగే ఆశ్రమంలోని 150 మంది అనాథ, మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, ఆశ్రమానికి 10,000 రూపాయలఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమంలో తనని భాగస్వామిని చేసినందుకు అవినాష్ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి మానసిక వికలాంగులకు సొంత కుటుంబంలా కంటికి రెప్పలా కాపాడుతూ వారికి మరో జన్మను అందిస్తున్న ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరిని కొనియాడారు. ఒక అనాథకు పునర్జన్మ కల్పించే గొప్ప అవకాశం దొరకడం నా పూర్వజన్మ సుకృతం అని ముక్కు అవినాష్ తెలిపారు. మాతృదేవోభవ అనాథ ఆశ్రమానికి ఇలానే అందరు ముందుకు వచ్చి తోచిన సహాయం అందించి, ఇంకా మున్ముందు ఎన్నో గొప్ప సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రోత్సహించాలని కోరుకోవడం జరిగింది.

## సంస్కృతికి చిహ్నాలు రంగవల్లులు - భరత్ కుమార్

**నాగార్జున హై స్కూల్ లో ఘనంగా సంక్రాంతి వేడుకలు**



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** వంగవల్లులు సంస్కృతికి చిహ్నాలు అని నాగార్జున హై స్కూల్ కరస్పాండ్ భరత్ కుమార్ అన్నారు. రైతులు పండించే పంటలు చేతికి వచ్చి పండుగను సంతోషంగా జరుపుకుంటారని, విద్యార్థుల కు పండుగల గురించి వివరించారు. సంక్రాతి పర్వదినాన్ని పురస్కరించుకొని రాయదుర్గం లోని నాగార్జున హై స్కూల్ లో టీచర్లు, విద్యార్థులు సంక్రాంతి వేడుకలు మరియు ముగ్గులు వేసి, స్కూల్ గ్రౌండ్ ను అందంగా తీర్చి దిద్దారు. ఈ సందర్భంగా విద్యార్థులు చక్కటి వేశాధారణలతో తెలుగు పాటలకు నృత్యాలు చేసి అలరించారు. గంగి రేద్దులు, హరిదాసులు, గాలి పాఠాలతో విద్యార్థులు సందడి చేశారు. గోబ్బేమ్మలు, బోగి మంటల తో తెలుగు పండుగ ఔనత్యాన్ని ప్రతిబింభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుందరి,టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొనినారు.

## మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు...

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా లో పలు ప్రాంతాల్లో చెత్త పేరుకు పోయి, దుర్గంధం తో దోమలు ఎక్కువయ్యాయని పిర్యాదు చేయగా వెంటనే స్పందించి దోమల మందు, ఫాగింగ్ చేసిన మున్సిపల్ సిబ్బందికి బిజెపి నాయకులు గణేష్ ముదిరాజ్ ప్రత్యేకంగా స్పందించిన మున్సిపల్ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా ఐరా గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవం





**చౌటుప్పల్, జనవరి 11(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జయ భూమి వెంచర్ లో ఉన్న ఐరా గ్లోబల్ స్కూల్ వారి ప్రథమ వార్షికోత్సవం శనివారం స్కూల్ యాజమాన్యం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుని స్కూల్ చైర్మన్ నీలాల శ్రీకాంత్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చూపరులను అలరించాయి . ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ..విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఉల్లాసం కలిగించే విధంగా ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన స్కూల్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర్వి నరసింహ గౌడ్, నాయకులు బొడిగె బాలకృష్ణ గౌడ్, కాలనీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ కొట్టం రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాఠశాల ప్రాంగణమంతా గాలిపటాలతో, రంగవల్లులతో రంగులమయమైంది. లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో రంగులమయంగా రాణి%శీ%చాల్సిన ఆవశ్యకత గురించి విద్యార్థుందరికీ చక్కగా వివరించారు. లార్డ్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే విద్యార్థుల మదిలో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల విలువలు కలిగిన పౌరులుగా తీర్చి దిద్దే విధంగా శిక్షణ ఇవ్వడంలో విద్యార్థుల తల్లిదండ్రుల సహకారాన్ని లార్డ్స్ విద్యాసంస్థలు ఎప్పుడూ ప్రోత్సహిస్తాయి అని అన్నారు. ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.